VISALAANDHRA Phone No 75301 ఉదయం *** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704718

సంపుటి 25 సంచిక 235 | విజయవాడ 12—12—75 శుక్రవారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

వియత్నాంపై అమెరికా ఆంక్షల రద్దు

వాషింగ్టన్ డిసెంబరు 1

వియత్నాంతో వాణిజ్యం చేయటానికి అంక్షలను రద్దు చేసేందుకు అమెరికా వర్తక ఉప సంఘం అంగీకరించింది

సైగాన్‌లో కీలుబొమ్మ ప్రభుత్వం పడిపోయిన తర్వాత వియత్నాంతో అన్ని రకాల వాణిజ్య సంబంధాలపై ఘోర ఆంక్షలు ప్రకటించారు.

ఇదీ లోకం



ఎంకటరమణా, నాదొక చిన్న సంశయం. నీ వుండీనే కాపాడుకోలేక పోతున్నావుగదా, మరి నా వుండీని రక్షించగలవా బాబూ ?

10 వేల టిక్కెట్‌లేని ప్రయాణీకులకు శిక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 10

రైళ్ళలో టికెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న 10 వేల మందిని నవంబరు నెలలో జైలుకు పంపారు.

వీరంతా జరిమానాలు కట్టలేకపోయారు టికెట్లు లేకపోవడమో తప్పుడు టికెట్లు చూపడం వల్లనో ప్రత్యేక అధికారుల వెంట ఉండే మేజిస్ట్రేట్లు వీరికి శిక్షలు విధించారు నవంబర్‌లో 17,141 మందిపై విచారణ జరిగింది ఆ నెలలో 5 613 దాడులు జరపగా 148 331 మంది టికెట్ లేని ప్రయాణీకులు పట్టుబడ్డారు వీరినుండి రు 19 లక్షలు రైల్వే బకాయిలుగా రాబట్టారు

లగేజి బుక్ చేయకుండా ఉన్న 81,655 కేసులను కూడా ఆ దాడులలో కనుగొన్నారు వీటిపై రు. 7 67 లక్షలు బకాయిలుగా రాబట్టారు

అకోలా - బుసావల్ స్టేషన్లమధ్య రైలు ప్రమాదం

12 మంది ప్రయాణీకులకు గాయాలు

బొంబాయి, డిసెంబరు 11

నాగపూర్-దాదర్ ఎక్స్‌ప్రెస్ బొంబాయి వెళుతుండగా, అకోలా - బుసావల్ స్టేషన్లమధ్య, ముర్తజాపూర్ సమీపంలో నిన్న రైలు ఇంజను, మూడు బోగీలు పట్టాలుతప్పిపడిపోగా, 12మందికి గాయాలు తగిలాయి. వారిలో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా వున్నట్లు మధ్యరైల్వే ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

అమరావతికి 50 కిలోమీటర్ల దూరంలో ముర్తిజాపూర్ - కబేపూర్వా స్టేషన్ల మధ్య రాత్రి 2-00 గంటలకు ప్రమాదం జరిగినట్లు బిద్నేరా స్టేషను మాస్టరు చెప్పినట్లు అమరావతి నుండి వచ్చిన సమాచారంలో తెలియచేయబడింది.

గాయపడిన ప్రయాణీకులను అకోలా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకోసం చేర్చారు. నేటిఉదయం బిద్నేరా స్టేషను నుండి బయలు దేరిన నాగపూర్ దాదర్ అప్ ఎక్స్‌ప్రెస్ బిద్నేరాస్టేషన్ నుండి బయలుదేరివెళ్ళి, రైలు మార్గం రైలు వెళ్ళడానికి వీలుగా లేనందున, ప్రయాణీకులతో బిద్నేరా స్టేషనుకు తిరిగి వచ్చింది.

బొంబాయి వెళ్ళవలసిన పాసింజరు రైళ్లు బిద్నేరాలో నిలిచిపోయినట్లు ఆ సమాచారంలో తెలిపారు.

బెద్నేరా రైల్వే స్టేషన్‌లో చిక్కుపడిపోయిన ప్రయాణీకులను అమరావతి తీసుకు రావడానికి ఏడు బస్సులు ఏర్పాటు చేసినట్లు యం యస్ టి సి డివిజనల్ కంట్రోలర్ చెప్పారు

బొంబాయి సెంట్రల్ స్టేషన్ లావెటరీవద్ద ప్రేలుడు

నిన్న అర్థరాత్రి బొంబాయి సెంట్రల్ స్టేషన్‌లో లావెటరీలో ప్రేలుడు సంభవించగా, లావెటరీ గోడలు, కిటికీఅద్దం వగైరా కొంత దెబ్బతిన్నాయి

అయితే ఎవరికీ గాయాలు తగలలేదు

లావెటరీనుంచి పొగ వస్తుండగా చూసి, అక్కడి స్వీపర్లు ప్రశాంతిని అక్కడికి రావలసి దిగాకే శోధించగా సరిగ్గా అదేసమయంలో పెద్ద ప్రేలుడు సంభవించింది అయితే ప్రేలుడు ఎలా సంభవించిందీ యింకా తెలియలేదని పోలీసులు తెలిపారు.

నజరత్ నగర మేయర్ పదవికి కమ్యూనిస్టు ఎన్నిక

నజరెత్ (ఇజ్రాయిల్) డిసెంబరు 11

ఇజ్రాయిల్ ప్రభుత్వం పెద్ద యెత్తున కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసినప్పటికి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి ఈ పురాతన నగరం మేయర్ పదవికి ఎన్నికయ్యారు

నగర మున్సిపల్ కౌన్సిల్‌లో కూడ కమ్యూనిస్టు పార్టీకి పూర్తి మెజారిటీ లభించింది

ఇజ్రాయిల్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు తఫిక్ జయ్యాద్ మొత్తం 1412) ఓట్లలో 9310 ఓట్లు (61 3) పొంది మేయర్‌గా ఎన్నికయ్యారు

మున్సిపాలిటీలో గల 17 స్థానాలకుగాను 11 స్థానాలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు విజయాన్ని సాధించారు

ప్రముఖ కవి, రాజకీయవేత్త అయిన శ్రీ జయ్యాద్ ఇజ్రాయిల్ పార్లమెంటు సభ్యులు కూడ. 1973 లో ఎన్నికైనపుడు యుద్ధాన్ని ఖండిస్తూ గేయాన్ని రాసినందుకు గాను ఆయన ప్రభుత్వ ఆగ్రహానికి గురయ్యారు.

కమ్యూనిస్టు పార్టీ విజయం పట్ల హర్షం ప్రకటిస్తూ వందలాది మంది ఇజ్రాయిల్ అరబ్‌లు ప్రదర్శన చేశారు.

ఉల్లిపాయల ధర తగ్గుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 10

మహారాష్ట్ర నుండి ఉల్లిపాయల పంట మార్కెట్‌లోకి రావటంతో జనవరి ఒకటవ తేదీనుండి ఉల్లిపాయల ధర తగ్గుతుందని జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ తెలిపింది.

ప్రస్తుత ఉల్లిపాయల ధరల సంక్షోభంలో ఫెడరేషన్ పాత్ర ఏమీలేదని, దక్షిణ భారత దేశంలో పంట సక్రమంగా లేనందున, మహారాష్ట్రలో ఆలస్యంగా వర్షాలు కురిసినందున ధరలు పెరిగాయని తెలిపింది

'హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా గుర్తించాలి'

భారత్, సూడాన్ అధ్యక్షుల సంయుక్త ప్రకటనలో డిమాండ్

కార్టూమ్ డిసెంబరు 11

హిందూమహాసముద్రం, ఎర్రసముద్ర ప్రాంతాల్ని శాంతిమండలంగా పరిగణించాలని ఆ ప్రాంతాలలో విదేశీ సైనిక స్థావరాలు నిర్మించి, అగ్రరాజ్య పోటీ, ఉద్రిక్తతలకు స్థావరాలుగా చేయరాదనీ భారత దేశం, సూడాన్‌లు అంగీకరించాయి.

సూడాన్‌లో భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నాలుగు రోజుల పర్యటన ముగిసిన సందర్భంగా, పైన తెల్పిన లక్ష్య సాధనకు అందరూ తీవ్ర కృషి సాగించాలనీ త్వరలో ఆ లక్ష్య సాధనకు కృషి చెయ్యడానికి అంగీకరిస్తూ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, సూడాన్ అధ్యక్షుడు గఫర్ సుమెరి నేటి రాత్రి యిక్కడ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

అలీన, వర్ధమాన దేశాల సమస్యలను పరస్పర సహకారంతో పరిష్కరించుకోడానికి వీలుగా ఆదేశాలు సన్నిహిత ఆర్థిక సహకారం నెరపుకోవాలని ఉభయదేశాల అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

సంపన్న దేశాలకు, వర్ధమాన దేశాలకు మధ్యగల వ్యత్యాసాన్ని తొలగించేందుకు చిత్తశుద్ధితో కృషిచెయ్యవలసిందిగా సంపన్న దేశాలకు ఉభయదేశాల అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల లిమాలో జరిగిన అలీన దేశాల విదేశాంగ మంత్రుల సభ చేసిన ఆర్థిక తీర్మానాల ప్రాధాన్యతను వక్కాణించి, నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నెలకొల్పాలనే లక్ష్యంతో ఐరాస ప్రత్యేక సమావేశం ఆమోదించిన తీర్మానాలను వెంటనే అమలు జరపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అలీనదేశాలు అంతర్జాతీయ రంగంలో నిజమైన పాత్ర నిర్వహించేందుకు వీలుగా అలీన విధాన ప్రాథమిక సూత్రాల భావాన్ని కాపాడవలసిందిగా కోరారు

బసిరెడ్డి ఆరోగ్యం మెరుగు

హైదరాబాదు, డిసెంబరు 11

స్వల్పగుండెపోటు కారణంగా మొన్న ఉస్మానియా ఆస్పత్రిలో చేరిన పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి నెమ్మదిగా కోలుకుంటున్నారని ఆస్పత్రివర్గాలు తెలిపాయి.

శ్రీ బసిరెడ్డి నిన్నరాత్రి ప్రశాంతంగా నిద్రపోయారని ఆయనగురించి ఆందోళనచెందవలసిన అవసరంలేదని డాక్టర్లన్నారు.

నిలిచిపోయిన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకై కోటిరూపాయలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు డిసెంబరు 11

రాష్ట్రంలో సగం నిర్మాణంలో నిలిచిపోయిన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిమిత్తం అదనంగా కోటి రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి నేడు సచివాలయంలో పత్రికలవారికి చెప్పారు.

ఈ అదనపు మొత్తంలో సగం అంటే రు. 50 లక్షలు ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని చెప్పారు. దీనిలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు కేటాయించిన మొత్తం రు. 3 కోట్ల 30 లక్షలకు పెరుగుతుంది

ప్రస్తుతం నిర్మాణం తలపెటిన 180 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో 77 ప్రాజెక్టులు 1976 మార్చి నాటికి పూర్తి కావలసి వుంది వాటిలో 9 300 ఎకరాల మేరకు నీరు సరఫరా అయ్యే 18 ప్రాజెక్టులు జూన్ నాటికి పూర్తయ్యాయని చెప్పారు

నిర్మాణం ప్రారంభించి పనులు జరుగుతున్న మరో 59 ప్రాజెక్టులకూడ పూర్తయితే మొత్తం 28 200 ఎకరాలకు (ఇప్పుడు పూర్తయినవాటితోసహా) నీరు లభిస్తుందని చెప్పారు

తలపెట్టి వాటిలో ఈ 77 తీసివేయగా, ఇంకా మరో 103 ప్రాజెక్టులు మిగిలి వుంటాయి

మామూలు కేటాయింపులు ఈ శాఖకు రు 2 కోట్ల 30 లక్షలు లభించింది అందులో ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులకే దాదాపు రు. 1 కోటి 30 లక్షలు పోయింది. పనులకు మిగిలేది రు. 1 కోటి మాత్రమే అందువల్ల అనేక ప్రాజెక్టులు పూర్తికాకుండా మిగిలిపోయాయి ఇప్పుడు ప్రభుత్వం అదనంగా మరో కోటిరూపాయలు ఇవ్వడం వల్ల కొంతపనిజరుపడానికి అవకాశంఏర్పడింది

నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయిన వాటిని పూర్తి చేయడంపైనే ప్రభుత్వం కేంద్రీకరించిందని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

వచ్చే సంవత్సరం కొత్త ప్రాజెక్టు అంటూ చేపట్టడం జరిగితే అది షట్సూత్ర పథకం క్రింద వచ్చిన నిధులతో మాత్రమే జరుగుతుందని చెప్పారు.

గత 70 సంవత్సరాలుగా ప్రజలు ఆందోళన జరుపుతున్న కృష్ణా, పెన్నా నదులను కలిపే ప్రాజెక్టు కనుక అనుమతి లభిస్తే, నెల్లూరుజిల్లా అంతటికీ నీటిసరఫరా లభిస్తుందని మంత్రి చెప్పారు

సోమశిల ప్రాజెక్టు 4 5 సంవత్సరాలలో ఒక రూపం తీసుకోగలదన్న ఆశాభావం ప్రకటించారు.

పాకిస్తాన్‌లో బంగ్లా రాయబారి

ఢాకా డిసెంబరు 11

పాకిస్తాన్‌లో బంగ్లాదేశ్ రాయబారిగా సుప్రీమ్ కోర్టు న్యాయవాది జహీరుద్దీన్‌ను నియమించాలని బంగ్లా ప్రభుత్వం నిర్ణయించింది

ఈ విషయాన్ని ఢాకాలోను ఇస్లామాబాద్‌లోను ప్రకటించారు జహీరుద్దీన్ వయస్సు 58 సంవత్సరాలు. కీ॥ శే॥ సుహ్రావర్ది మంత్రివర్గంలో ఆయన విద్యాశాఖమంత్రిగా పనిచేశారు

కువాయత్ ఇంధన శాఖమంత్రి ఢిల్లీరాక

న్యూఢిల్లీ, డిసెంబరు 11

భారత-కువాయత్ అమధ్య ముఖ్యంగా మూడు రంగంలో సహకార విస్తరణపై భారత ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు కువాయత్ ఇంధన శాఖమంత్రి అబ్దుల్ కజెమి నాయకత్వాన 7 గురు సభ్యులుగల ఉన్నతస్థాయి ప్రతినిధివర్గం నేడిక్కడికివచ్చింది.

కువాయత్ నేషనల్ పెట్రోలియం కంపెనీ అధ్యక్షులు అహమ్మదీ అల్ ముతాన్ ప్రతినిధివర్గంలో వున్నారు.

విమానాశ్రయంలో భారత పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ కె డి. మాలవీయా ప్రతినిధివర్గానికి స్వాగతం చెప్పారు

అవినీతి ఆరోపణలపై ఎ.సి.టి.ఓ.తొలగింపు

హైదరాబాదు డిసెంబరు 11

కృష్ణాజిల్లా, నందిగామ అసిస్టెంట్ కమర్షియల్ టాక్సు అధికారిగాయిదివరకు పనిచేసిన శ్రీ బి. వి రాఘవయ్యను అవినీతి ఆరోపణలపై ఉద్యోగం నుండి తొలగించారు

ఈ కేసును అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేసింది ఆరోపణలపై క్రమశిక్షణా చర్యల ట్రిబ్యునల్ విచారణ జరిపిన అనంతరం యీ చర్య తీసుకున్నారు.

జయప్రకాశ్ ఆరోగ్య పరిస్థితి

బొంబాయి డిసెంబర్ 11

జయప్రకాశ్ నారాయణ్ నిన్న రాత్రి ప్రశాంతంగా గడిపారని జస్లోక్ ఆస్పత్రి డైరెక్టర్ శ్రీ యస్ జె మెహతా తెలిపారు

ఈ రోజు జయప్రకాశ్ అల్పాహారంగా ఉప్మావంటి పదార్థాన్ని రెండు గుడ్లను, మజ్జిగ, కాఫీ తీసుకున్నారు

జపాన్‌పై భారత్ విజయం

డేవిస్ కప్ టెన్నిస్ పోటీల్లో

టోక్యో డిసెంబర్ 11

తూర్పు మండలం డేవిస్‌కప్ రెండవ రౌండ్‌లో భారతదేశం 3 2 ఆధిక్యతతో జపాన్‌ను ఓడించి మూడవ రౌండుకు చేరుకున్నది

మూడవ రౌండ్ పోటీలో ఫిలిప్పైన్స్‌తో రేపు భారత్ మనీలాలో ఆడుతుంది

ఈరోజు జరిగిన రివర్స్ సింగిల్స్‌లో విజయ్ అమృత్‌రాజ్ 3 6 6-0 6-4 6-3 స్కోరుతో జపాన్‌కు చెందిన తోషిరో సాకాయ్‌ను ఓడించారు

మరో సింగిల్స్‌లో భారత్‌కు చెందిన శశిమీనన్ 6 4 3-6 1-6 4 6 స్కోరుతో జపాన్‌కు చెందిన జూయాన్ కాశీ చేతిలో ఓడిపోయారు

మొదట సింగిల్స్‌ను తర్వాత డబుల్స్‌ను భారతదేశం గెలుచుకున్నది

ఆంధ్ర యూనివర్శిటీ పాలక సంస్థల గడువు పొడిగింపు

హైదరాబాదు, డిసెంబరు 11

ఆంధ్ర యూనివర్శిటీ సెనెట్ సిండికేట్, ఎకడమిక్ కౌన్సిల్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ గవర్నరు శ్రీ ఓబులరెడ్డి ఆర్డినెన్సు జారీ చేశారు

ఈ ఆర్డినెన్సు ప్రకారం వాటి పదవీ కాలం 1977 జనవరి1వ తేదీన తిరిగి సెనెట్ సిండికేట్, ఎకడమిక్ కౌన్సిల్ పునర్నిర్మించే వరకు కొనసాగుతుంది.

ఈ ఆర్డినెన్సును ఈ నెల 8 వ తేదీ గెజిట్‌లో ప్రకటించారు.

బి. హెచ్. ఇ. ఎల్. కు దశాబ్దంలో రు. 48 కోట్లలాభం : శ్రీ కృష్ణమూర్తి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు డిసెంబరు 11

ఇక్కడికి చేరువలోని రామచంద్రపురంలోగల ప్రభుత్వరంగ సంస్థ భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్ స్థాపించబడిన గత 10 సంవత్సరాలలో రు 410 కోట్ల విలువగల ఉత్పత్తిని సాధించి, రు. 48 కోట్లు లాభాన్ని ఆర్జించింది

ఈ పరిశ్రమ 10వసంస్థాపక దినోత్సవం సందర్భంగా చైర్మన్ శ్రీ వి కృష్ణమూర్తి నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ పై విషయాన్ని వెల్లడించారు.

ఈ ఫ్యాక్టరీలో 8500 మంది కార్మికులు పనిచేస్తున్నారు

పూర్తి స్వదేశీ యంత్రాంగంతో చెకోస్లోవేకియా సహకారంతో నిర్మించిన బి హెచ్ ఇ.యల్. రామచంద్రపురం ఫ్యాక్టరీ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడే అనేక భారీ విద్యుత్ పరికరాలను, ఉక్కు, కాగితం ఎరువుల పరిశ్రమలలో వుపయోగించే విలువైన యంత్రాలను తయారు చేస్తుంది.

దేశంలో మొట్టమొదటి సారిగా నూనె తవ్వకాలకు వుపయోగించే 7 రిగ్గులను 1976 నాటికి తయారు చేయటానికి ఈ పరిశ్రమ సన్నద్ధమవుతున్నదని చైర్మన్ శ్రీ వి కృష్ణమూర్తి తెలియచేశారు

ఈ పరిశ్రమ ఉత్పత్తిచేసే యంత్రాల వల్ల కోట్లాది రూపాయల విలువగల విదేశీ మారకద్రవ్యం ప్రభుత్వం ఆదా చేయగలుగుతుందని కూడా ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా జరిగిన వుత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. పది సంవత్సరాల అభివృద్ధి సూచకంగా ఏర్పాటు చేసిన చిహ్నానికి ఆయన ప్రారంభోత్సవం చేసారు.

ఫ్యాక్టరీ ప్రారంభంనుండి పనిచేస్తున్న 2400 మంది కార్మికులకు యాజమాన్యం బహుకరించిన చేతి గడియారాలను ముఖ్యమంత్రి కొంతమంది కార్మికులకు ప్రదానం చేశారు ఇదే మాదిరిగా ప్రతి సంవత్సరం పది సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన కార్మికులందరికీ గడియారాలను బహూకరిస్తామని యాజమాన్యం ప్రకటించింది

బి హెచ్.ఇ యల్ లో పనిచేసే కార్మికులకు అదనంగా కాలనీలను నిర్మించే కార్యక్రమానికి ప్రభుత్వం సహాయం చేయడానికి సిద్ధంగా వుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు

చైర్మన్ శ్రీ కృష్ణమూర్తి ప్రసంగిస్తూ బి హెచ్ ఇ యల్ అన్ని యూనిట్లలో పనిచేసే 5 వేలమంది ఎగ్జిక్యూటివ్‌లకు ట్రైనింగు ఇచ్చే నిమిత్తం రామచంద్రపురంలో కాలేజిని స్థాపించనున్నట్లు ప్రకటించారు

ఈ సభలో కేంద్ర పునరావాస శాఖా మంత్రి శ్రీ కె వెంకటస్వామి, చెకోస్లోవేకియా రాయబార ప్రతినిధి జెర్ ఫ్యాక్టరీ మాజీ జనరల్ మేనేజరు శ్రీ కరియప్ప, చైర్మన్ శ్రీ వి. కృష్ణమూర్తి జనరల్ మేనేజరు శ్రీ జి యం నాయుడు. కార్మిక నాయకులు శ్రీ యస్పార్. కపూర్, శ్రీ నాగం కృష్ణారావు (యం. యల్ సి.) తదితరులు పాల్గొన్నారు

అంగోలా ప్రజలకు వ్యతిరేకంగా అమెరికా, చైనాల మిలాఖత్:

ఐ.రా.స.జనరల్ అసెంబ్లీలో సోవియట్ విమర్శ

ఐ. రా. స. డిసెంబరు 11

అంగోలా శాంతికాముక ప్రజల స్వాతంత్ర్యాన్ని విరోధించేందుకు పరిస్థితిని విషమింపజేసేందుకు అమెరికా, చైనాలు కలసి పనిచేస్తున్నాయని సోవియట్ రాయబారి జాకబ్ మాలిక్ విమర్శించారు.

దక్షిణాఫ్రికా జాతి వివక్షతా విధానాలను ఖండిస్తూ ప్రత్యేక రాజకీయ కమిటీ పంపిన తీర్మానంపై చర్చ సందర్భంగా మాలిక్ తన ప్రసంగంలో అంగోలా పరిస్థితిని ప్రస్తావించారు.

అంగోలాలోని మూడు విముక్తి ఉద్యమాలను బలపరుస్తున్నామని చైనా విదేశాంగ మంత్రి చేసిన మోసపూరిత ప్రకటనను ప్రస్తావిస్తూ అది పూర్తిగా అబద్ధమని మాలిక్ స్పష్టం చేశారు

అంగోలాలో సామ్రాజ్యవాద అనుకూల జాతివివక్ష అనుకూలశక్తులనే పెకింగ్ బలపరుస్తున్నదని ఆయన పేర్కొన్నారు

సి.ఐ.ఎ. ఏజెంట్ల సరసన మావోయిస్టులు

అంగోలా దేశభక్తియుత శక్తులకు వ్యతిరేకంగా సి ఐ ఎ ఏజెంట్లతో భుజం భుజం కలిపి చైనా సైనిక శిక్షకులు పనిచేస్తున్నారని ఆయన నిశితంగా విమర్శించారు

మాటలలో దక్షిణాఫ్రికా, దక్షిణ రొడీషియాల శ్వేతజాతి ప్రభుత్వాలను ఖండిస్తూ ఆచరణలో అంగోలాలో ప్రతిఘటనశక్తులను

(మిగతా 2 వ పేజీలో)

కిస్సింగర్‌పై అభిశంసన విరమణ

వాషింగ్టన్, డిసెంబరు 11

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్‌పై అభిశంసన ఆరోపణలను ఉపసంహరించుకుంటున్నట్లు పార్లమెంట్ విచారణకమిటీ అధ్యక్షుడు ప్రకటించారు

అమెరికా గూఢచారిశాఖ రహస్య కార్యకలాపాల సమాచారాన్ని అందించేందుకు అధ్యక్ష భవనం అంగీకరించినందున యీ చర్య తీసుకుంటున్నట్లు డెమోక్రాట్ అయిన ఓటిస్ పైక్ ప్రకటించారు

సి ఐ ఏ రహస్య కార్యకలాపాలపై విదేశాంగశాఖ సిఫార్సులు చూపించాలని కమిటీ చేసిన విజ్ఞప్తిని ఫోర్డు ప్రభుత్వం తిరస్కరించటంతో కిసింగర్‌పై అభిశంసన తీర్మానం చేయాలని కమిటీ భావించింది.

కమ్యూనిజం

భారత కమ్యూనిస్టుపార్టీ 50 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో

- భారతదేశం - మార్క్సు ఎంగెల్స్, లెనిన్
- భారత కమ్యూనిస్టుపార్టీ - కార్మికవర్గం - రాజబహదూర్ గౌడ్
- 1939-45 యుద్ధకాలం - కమ్యూనిస్టుపార్టీ పంథా - మోహిత్ సేన్
- ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ పుట్టుక - కొన్ని స్మృతులు - - చలసాని వాసుదేవరావు
- విప్లవోద్యమ కార్యకర్తగా నా తొలి అనుభవాలు - - కంభంపాటి సత్యనారాయణ
- బెనారస్ విశ్వవిద్యాలయ విద్యార్థుల పాత్ర - బొన్నం వీరరాఘవయ్య
- పార్టీ నిర్మాణదశలో నా అనుభవాలు - తుమ్మల
- గుంటూరుజిల్లాలో పార్టీ నిర్మాణ తొలిదశ - పులుపుల వెంకటశివయ్య
- నెల్లూరు జిల్లాలో పార్టీ పుట్టుక - ఎరచూరి రామకోటయ్య
- పశ్చిమగోదావరిజిల్లాలో పార్టీ నిర్మాణ చరిత్ర - సంకు అప్పారావు
- తెలంగాణా సాయుధపోరాటం, నా అనుభవాలు ఆరుట్ల రామచంద్రారెడ్డి
- తెలుగులో కవిత్వం-సామాజిక స్పృహ - ఏటుకూరి బలరామమూర్తి
- సోషల్ డెమొక్రసి - సిద్ధాంతం ఆచరణ కె యల్. మహేంద్ర
- ఫాసిస్టు వ్యతిరేక మహాసభలు వాటి ప్రాధాన్యత - గిరిప్రసాద్
- పునరంకితం - ఈడ్పుగంటి నాగేశ్వరరావు
- ఇంటర్నేషనల్ - (తెలుగుసేత - రాంభట్ల)

సంయుక్త 7 వ వారం

విజయవాడ: నవరంగ్ (ఏ.సి) వైజాగ్ లీలామహల్ (ఏ.సి) గుంటూరు లీలామహల్

6 వ వారం

కాకినాడ: ప్యాలెస్ (డీలక్స్) రాజమండ్రి: ఊర్వశి (ఏ.సి)

5 వ వారం

వరంగల్ కృష్ణకళా మందిర్

సంయుక్త 31 వ వారం

హైద్రాబాద్ రామకృష్ణ (70MM AC)

19-12-75 నుండి ఉదయం ఆటతో ప్రారంభం

నెల్లూరు లీలామహల్ రంగమహల్

జి.పి.సిప్పీ సమర్పించు

షోలే కలర్

దర్శకత్వం రమేష్‌సిప్పీ

రచన సలీమ్ జావేద్

సంగీతం RD బర్మన్

రాజశ్రీ పిక్చర్స్ (P) Ltd

DEVI

ప్రధాన మంత్రి 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి అనుగుణంగా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉప్పలపాడు బ్రాంచి

భూమిలేని వ్యవసాయ కార్మికులకు, చర్మకారులకు, కుమ్మరులకు,
సంచార వస్త్ర విక్రేతలకు, మహిళలకు రుణాలను అందజేయు పథకాన్ని

నేటి మధ్యాహ్నం గం. 2-30 లకు

మెస్సర్స్ శ్రీ ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్, గణపవరం
(చిలకలూరిపేట) వారి ఆవరణలో ప్రారంభిస్తున్నది.

ప్రారంభకులు : గౌ. శ్రీ చనుమోలు వెంకటరావు
(రోడ్లు, భవనాల శాఖామాత్యులు)

అధ్యక్షులు : శ్రీ జి. సత్యనారాయణరావు
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ మేనేజరు)

పై ప్రారంభోత్సవం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ

మెస్సర్స్ మద్ది వెంకటరత్నం కంపెనీ ప్రై. లిమిటెడ్,
టుబాకో ఎక్స్‌పోర్టర్స్ & కాటన్ మర్చంట్స్

గణపవరం చిలకలూరిపేట.

విశాలాంధ్ర

1975 డిసెంబరు 12 శుక్రవారం

తిమోర్‌పై దురాక్రమణ

గత ఆదివారం పోర్చుగీస్ తూర్పు తిమోర్‌పై సైనిక దురాక్రమణ జరిపిన ఇండోనేషియా అక్కడ అనేక ఘాతుకాలకు పాల్పడుతున్నట్లు తాజాగా వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. వందలమంది మహిళలను, పిల్లలను దయాదాక్షిణ్యాలు లేకుండా కాల్చివేస్తున్నారనీ, చర్చీలలో దాక్కున్న వారిని బయటకులాగి వీధుల్లో పడవేసి పాశవిక చర్యలకు పాల్పడుతున్నారనీ కూడా వార్తలు వస్తున్నాయి. ఇండోనేషియా సైనిక దురాక్రమణను తిమోర్‌పై ప్రజల జరిగే దౌర్జన్యకాండను ఖండించవలసి వుంది

మలే ద్వీపసముదాయంలోని దక్షిణ ప్రాంతంలోవున్న తిమోర్ దీవి తూర్పు భాగం పోర్చుగల్ వలస ప్రాంతం. పశ్చిమ భాగం ఇండోనేషియాకు చెందింది 1586 నుండి అంటే దాదాపు నాలుగు శతాబ్దాల కాలం పోర్చుగీస్ వలస ప్రాంతంగావున్న తిమోర్ 1973 జనవరిలో స్వయంపాలన ప్రతిపత్తిగల ప్రాంతంగా ప్రకటించబడింది. 1974 ఆగస్టులో పోర్చుగల్‌లో ఫాసిస్టు పాలన కూలిపోయిన తర్వాత లిస్బన్ విప్లవ ప్రభుత్వం తిమోర్ స్వాతంత్ర్య హక్కును గుర్తించింది. అప్పటివరకు తిమోర్ స్వాతంత్ర్య పోరాటాన్ని నడుపుతున్న పార్టీలలో ప్రధానమైన స్వతంత్ర తిమోర్ విప్లవ సంఘటన (ఫ్రెటిలిన్) 1975 నవంబర్ 28 న తిమోర్‌ను స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించింది. అయితే మితవాద శక్తులతో ఏర్పాటు చేయబడిన, తిమోర్ డెమోక్రటిక్ యూనియన్ (యు. డి టి), పీపుల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ తిమోర్ (అపోడిటి)లు. తిమోర్ విప్లవ సంఘటన ఫ్రెటిలిన్‌ను వ్యతిరేకిస్తూ వచ్చాయి ఫలితంగా ఉభయ పక్షాల మధ్య సాయుధ పోరాటం చెలరేగింది వామపక్ష శక్తులతోకూడిన ఫ్రెటిలిన్ నిజమైన విముక్తి సంఘటనగా రూపొంది అనేక విజయాలను సాధించింది.

అయితే 'స్వతంత్ర తిమోర్' ఆవిర్భావం సుతరామూ యిష్టంలేని ఇండోనేషియా గత ఆదివారం "తిమోర్‌లోని స్థానిక ప్రజలు తమపై దాడులు జరుగుతున్నాయనీ ఫ్రెటిలిన్ నుండి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారన్న" సాకుతో రాజధాని దిలీపై సైనిక దురాక్రమణ జరిపింది. పైగా తాము దాడి చేయలేదని ఇండోనేషియా వలంటీర్ల సహాయంతో స్థానిక ప్రజలే తమ "స్వాతంత్ర్యాన్ని" కాపాడుకొంటున్నారని ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ ఆదం మాలిక్ గొప్పలు చెప్పుకొంటున్నారు

ఇండోనేషియా జరిపిన సైనిక దురాక్రమణకు నిరసనగా పోర్చుగల్ ఆ దేశంతో దౌత్య సంబంధాలు త్రెంచుకొన్నది దురాక్రమణ అంతం అయ్యేటట్లు చూడాలని ఐరాస భద్రతా సంఘానికి విజ్ఞప్తి చేసింది. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా తిమోర్‌పై ఇండోనేషియా జరిపిన దురాక్రమణ ప్రపంచ శాంతి సంఘం ఖండిస్తూ ఫ్రెటిలిన్‌కు తోడ్పాటు ప్రకటించింది

నూతనంగా స్వాతంత్ర్యం సముపార్జించుకొన్న వలస దేశాలలో యింకా విభజించి పాలించు సిద్ధాంతాన్ని పట్టుకు ప్రాకులాడే వారి ఆశలు అడియాసలుగాక తప్పదని చరిత్ర రుజువుచేసింది. సాయుధ దురాక్రమణకు స్వస్తిచెప్పి అక్కడి ప్రజల అభీష్టానుసారం సమస్యకు పరిష్కారం అన్వేషించకపోతే తిమోర్ ప్రజలు మరోసారి చరిత్ర నేర్పిన సత్యాన్ని రుజువు చేయగలరు

ఆందోళన కలిగిస్తున్న పోర్చుగీసు ఘటనలు

"ప్రజాస్వామ్యం" అంటే ఏమిటన్నదంతు [illegible] అంగీకారం ప్రకటించాడు సోషలిస్టు నాయకుడు మారియోసోర్స్ అయితే అన్యాయాలు ఆయన స్వరంలో గర్వం [illegible] ఒకటే [illegible] (అంతకన్న సరిగా చెప్పాలంటే ప్రభుత్వంలో ఓ పెద్ద విభాగం ఎందుకంటే సోషలిస్టులు పి డి పి మితవాద అధికారం ప్రారంభించిన యీ ప్రమాదకర కార్య (కమ్యూనిస్టు కమ్యూనిస్టులు బలపరచలేదు) విప్లవ పథాన్ని అనుసరిస్తున్నామనీ సోషలిస్టు నిర్మాణానికి కట్టుబడి వున్నామనీ చెప్పుకొనే ప్రభుత్వం కార్మిక వర్గం చేసే ప్రదర్శనల కూ శ్రామిక ప్రజల కు వ్యతిరేకంగా చర్య తీసుకోవడానికి నిరాకరించిన సైన్య విభాగానికి వ్యతిరేకంగా "పన్మెస్"కు పూనుకొంది

మితవాదులు చేపట్టిన ఈ కార్యక్రమ తాత్పర్యమల్లా అనిశ్చిత పరిస్థితిని అరాజకాన్ని సృష్టించడం అల్లర్లూ పుట్టించి అధికారాన్ని కొల్లగొట్టడం వాటిని సాగనీయకుండా సైన్యంలోని విప్లవశక్తులను బయటకు గెంటడానికే తప్పవేరేమీ కాదు

ఆ సమయంలో సమైక్యంగా ఉండా లనీ, రెచ్చగొట్టేందుకు మితవాదశక్తులు చేస్తున్న ప్రయత్నాల్లో యిరుక్కోరాదనీ పోర్చుగీసు ప్రజలను కమ్యూనిస్టు పార్టీ పదేపదే హెచ్చరించింది సంక్షోభాన్ని రాజకీయంగా పరిష్కరించు కోవాలేగాని ఘర్షణలోకి దిగరాదనీ అలా జరిగితే విప్లవ ప్రయోజనాలకు, ప్రజా ప్రయోజనాలకు పెద్ద నష్టం జరుగుతుందనీ, దుస్సాహసిక చర్యలకు దిగవద్దనీ పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ (పి సి పి) హెచ్చరించింది

అయితే యిప్పటికే విషయం స్పష్టమవుతోంది సోషలిస్టు పి డి పి ప్రాబల్యం ప్రభుత్వంలో వున్న ప్రభుత్వం సాధించడం, సైన్యంలోని [illegible] వున్న [illegible] తొలగించి మితవాదులు చర్యలు యివన్నీ ఒకదానికి మరొకటి తోడై విప్లవాన్ని ముగింపు చెయ్యడానికి తోడై చివరకు సాయుధ ఘర్షణలకు, అంతర్యుద్ధానికి దారితీశాయి

మూ [illegible] వామపక్ష సైనికాధికారులు [illegible] కమిషన్లు అధిపతులు పోర్చుగల్లో యింకా [illegible] అరెస్టు కావలసి వున్నాయి. [illegible] ప్రాంతంలో [illegible] ఆసలు ఎవరూ [illegible] కల్పించాయి అక్కడ [illegible] డెమొక్రటిక్ [illegible] ఆ ఉద్యమం అనిపించి చేసింది [illegible] అంతా [illegible] సైన్యంపై ఒత్తిడి తెచ్చేందుకుగాను, "అన్ని ఎయిర్ బేస్‌లను బంద్ చెయ్యడం" ద్వారా "సమ్మె" చెయ్యడం ద్వారా ప్రభుత్వ సంక్షోభమే సృష్టించింది

ప్రాబల్యం తర్వాత పోర్చుగల్‌లో నెలకొన్న తరుణ ప్రజాస్వామ్య శక్తులు రక్షణ వాదం ప్రమాదం ఏర్పడింది

పుసూక్ అలీఖాన్

తాము కోరుకున్న సాయుధ ఘర్షణ ప్రారంభం కావడంతో మితవాదులు ఎత్తుగడలు మార్చుకొన్నారు

పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో నవంబరు 29 న ఒక ప్రకటన జారీ చేసింది. అందులో ఇలా సైనికుల్లోని విప్లవశక్తులపై దాడి [illegible] పోర్చుగీసు ప్రజలను హెచ్చరించింది. ఆ ఘటనలు రుజువు చేస్తున్నాయి. చివరకి విప్లవ అభివృద్ధి నిరోధక శక్తుల చేతుల్లోకి పోయి, సైనిక ఉన్నతాధికారం ఎప్పుడూ అలాగే ప్రభుత్వంలోను రాజ్యాంగ యంత్రాంగంలోను ఉన్నతి పగ్గాలను క్షీణం చేసుకొనేందుకే ఈ ఘటనలు తోడ్పడినాయి 1974 ఏప్రిల్ 25

కమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

సమ్మెకు పిలుపునిచ్చిన [illegible] ఉద్యమంలో [illegible] చెందిన వారందరిని ఏకోన్ముఖం చెయ్యాలనీ, ప్రభుత్వంలోని వామపక్ష శక్తులను సంఘటితం చెయ్యాలనీ అభివృద్ధి నిరోధకవాద్యం అయిన పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీని ప్రభుత్వం నుండి వెలగించాలనీ పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ (పి సి పి) వాదించింది గత [illegible] తర్వాత పి సి పి తన యీ వాదనపై పునరుద్ఘాటిస్తూ కొత్తగా ప్రకటన చేసింది

ఆ ప్రకటనలో, యిటీవల పరిణామాల నుండి రెండు నిర్ధారణలను చేసింది.

"1 ఉగ్రవాద ప్రభావానికి గురైన వారి సుదుద్దేశం చేసేవారి; వామపక్ష శక్తుల్లో చీలిక, పొత్తులకు వ్యక్తిత్వం పోర్చుగల్లు కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా పోరాటం — ఇవి ఓటమికి దారి తీస్తాయి ఆ ఓటమి అటువంటి విధానాన్ని అవలంబించే వారికే గాక, మొత్తం విప్లవానికే సంభవిస్తుంది.

2 సోషలిస్టు పార్టీ ఎలాగుండి ప్రకటించే సారాంశానికి లొంగిపోయి మరింత ప్రమాదకర కొత్త వాదనలు కియిందలున్న స్థాయినను నిర్మించారని కొన్నిసాందర్భాలకి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులతో పొత్తు సామ్రాజ్యవాద బూర్జువా అనుకూలంగా నాశనాన్ని [illegible] దాకా ప్రజాతంత్ర ఆకాంక్షల కొనసాగింపు విప్లవ వినాశనానికే దారి తీస్తుంది"

పి సి పి పొలిటికల్ కమిషన్ ఇంకా యిలా స్పష్టం చేసింది:

వామపక్ష సైనిక శక్తులపై ప్రారంభిస్తు చర్యలు తీవ్రంగా ప్రగతిశీల దళాలు కలిగిన సైనిక యూనిట్లను రద్దుచేసి కింద స్థాయిల అభివృద్ధి నిరోధకులను నియమించారు వెంటనే ఆపుచేయ్యకపోయినట్లయితే యిది ప్రమాదకరం భవిష్యత్తులో మితవాద సైనిక పెత్తనానికి దారి తీసే ప్రమాదముంది 'గ్రూప్ ఆఫ్ నైన్' లేక సోషలిస్టు పార్టీ నో అనుసరించే సైన్యం చేపట్టే ఆ పెత్తనం పోటిందన్న హామీ ఏమీ లేదు

అర్మ్‌డ్ ఫోర్సెస్ మూవ్‌మెంట్ (నాయకుల బాగోతం మెంబరు కొని లిబరల అనబడేవారు సోషలిస్టు గాడ్జెల్లు కమ్యూనిస్టు వ్యతిరేకతతో, అభివృద్ధినిరోధక శక్తులతో చేతులు కలిపితే, చివరకు మితవాదుల చేతుల్లోకి దారి పోయి, ఫాసిజంవైపు సులభంగా వెళ్ళే ప్రమాదం లేకపోలేదని పి సి పి ఎదే పదే హెచ్చరించింది

వాస్తవ వ్యతిరేక విప్లవాంతరం సంపాదించుకున్న హక్కుల పరిరక్షణార్థమూ విప్లవ ప్రతిష్ఠాం కరుల పురోగతికి అడ్డు

(మిగతా 5 వ పేజీలో)

పార్టీ నిర్మాతలు

కామ్రేడ్ పి. జీవానందం



తమిళులందరినీ అద్భుతమైన వాగ్ధాటి ప్రవంచ వైచిత్రి, సాహితీ సౌరభాలతో యిట్టే ఆకట్టుకొన్న మహా వక్త కామ్రేడ్ పి జీవానందం

తమిళనాడు సాహిత్య రాజకీయ రంగాలలో ఎనిమిది నాలుగు దశాబ్దాలు ధ్రువతారగా వెలుగొందిన కామ్రేడ్ జీవా 1907 లో కన్యాకుమారి జిల్లాలోని బూతపండిత గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారు

పెద్దగా కాలేజీ చదువు అభ్యసించే అవకాశంలేని 'జీవా' చిన్ననాటి నుండి స్వయంకృషి నిరుపమానమైన 'ఏకలవ్య' దీక్షలతో పైకి వచ్చిన నిగూఢ ప్రతిభాశాలి.

తమిళ సాహిత్యంలోని ప్రాచీన, అర్వాచీన, సాంప్రదాయక వర్తమాన సాహిత్య సౌందర్యాలను, రీతులను కరతలామలకం చేసుకున్న కరోర తపస్వి

కంబన్ రామాయణ విశేషాల నుండి సుబ్రహ్మణ్యభారతి కవితారీతుల వరకు పండిత పామరులకు అన్నెరుపుగొలిపే విధంగా వ్యాఖ్యానాలు, భాష్యాలు చెప్పిన భాష్యకారుడు

ఇ. వి రామస్వామినాయకర్ సాంఘిక సమానత్వ ఉద్యమం, మహాకవి భారతి ప్రగతిశీల సాహితీధారల ప్రభావంలో తీవ్ర జాతీయవాదిగా, సంఘ సంస్కరణాభిలాషిగా ప్రజాసేవా రంగంలో ఆయన జీవితం మొదలైంది.

1927 లో చరిత్రాత్మక 'వైకోం' సత్యాగ్రహం తర్వాత ఉప్పు సత్యాగ్రహంలోనూ పాల్గొన్నందుకు కారాగారశిక్ష అనుభవించారు.

1927 డిసెంబరులో మద్రాసులో జరిగిన కాంగ్రెసు మహాసభలో అప్పుడే సోవియటు, యితర యూరపు దేశాలు పర్యటించి తిరిగివచ్చిన, సామ్రాజ్యవాద, వలసవాద వ్యతిరేక ప్రపంచ సభలో పాల్గొనివచ్చిన జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం 'జీవా'ను విశేషంగా ఆకర్షించింది. అప్పటికే అక్టోబరు మహావిప్లవం వల్ల ప్రభావితులైన ఆయనలో ప్రపంచ పరిణామాలపట్ల సాంఘిక, ఆర్థిక సమస్యలపట్ల శాస్త్రీయ విశ్లేషణాత్మక వివేచనా దోరణి కలిగి ఎంతో దోహదం చేసింది అప్పటి నుండి ఆయన మార్క్సిస్టు భావాలవైపు [illegible] ఆకర్షితులయి 1934 లో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం పొందారు

1932 లో 'సమధర్మం' అన్న సోషలిస్టువార పత్రికను స్థాపించి అతివాద భావాల వ్యాప్తికి విశేషంగా తోడ్పడ్డారు పశ్చిమ యూరపు, అమెరికాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ 30 వ దశకంలో ఎదుర్కొన్న తీవ్ర సంక్షోభ పరిస్థితులలో సామ్యవాద, సోషలిస్టు సిద్ధాంతాలవైపు మొగ్గుతున్న యువతరానికి ఆ పత్రిక వేదికగా వేగుచుక్కగా రూపొందింది రాజకీయాలలో తీవ్రంగా విభేదించే రాజాజీ, పెరియార్ వంటి ప్రత్యర్థి ప్రముఖులు వైతం వివిధ సమస్యలపై ఆయనచేసే వ్యాఖ్యలను ఆసక్తితో చదివేవారు.

1937 39 కాలంలో ఎ ఐ సి సి సభ్యులు తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రముఖులు కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖపాత్ర వహిస్తూ 'జనశక్తి' దినపత్రికను తీర్చిదిద్దిన శిల్పి.

సుప్రసిద్ధ రాజకీయవాదిగా అంతకుమించి కవిగా, పండితుడిగా, మహా వక్తగా గణుతికెక్కిన 'జీవా' 1963 జనవరి 18 న మరణించారు. అప్పటికి ఆయన కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సభ్యులు: తమిళనాడు రాష్ట్ర సమితి కార్యదర్శివర్గ సభ్యులు కూడా.

నెల్లూరుజిల్లాలో గొర్రెల పంపకం

రు. 2,4 లక్షల మంజూరు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 10

నెల్లూరు జిల్లాలో వెనుకబడ్డ వర్గాలు ఇతర బలహీనవర్గాలకు గొర్రెల పంపకం పథకం కోసం రూ 2 లక్షల 40 వేలు మంజూరు అయింది

అయితే దరఖాస్తుల సేకరణ పరిశీలన ఇప్పటి వరకు జరుగుతున్నట్లు తెలుస్తోంది

ఈ నెల 20 వ తేదీలోగా ఈ దరఖాస్తుల సేకరణ పరిశీలన పూర్తి కావాలని, ఈ డబ్బు నెలాఖరులోగా వినియోగించాలని జిల్లా కలెక్టరు శ్రీ అర్జునరావు గూడూరులో జరిగిన ఒకసభలో ప్రసంగిస్తూ అధికారులను కోరారు

1976 మార్చిలోగా జిల్లాలోని వివిధ గ్రామాలలో సాంఘిక, ఆర్థిక సర్వే జరిపిస్తామని కలెక్టర్ అన్నారు. జాలరులకు 20 శాతం సబ్సిడీపై వలలను దారాల సప్లయికు సంబంధించి కూడా దరఖాస్తుల్ని సేకరించవలసిందిగా కలెక్టర్ కోరారు.

వెనుకబడ్డ తరగతుల ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బాబూరావువర్మ మాట్లాడుతూ ఆర్థిక సహాయం ఎరువులు అందజేసే కృషిని చేపట్టిన ఈ కార్పొరేషన్ ఇచ్చే నిధుల్ని వినియోగించుకోవలసిందిగా అధికారులను విజ్ఞప్తి చేశారు

గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ సి వి వెంకటేశం మాట్లాడుతూ ఈ నెల 15 నుండి ప్రత్యేక న్యూట్రిషన్ కేంద్రాలకు ఆహార పదార్థాలను కేరీ సంస్థ పునికంగా ఇస్తుందని చెప్పారు దీనివల్ల స్థానికంగా ఆహార పదార్థాలు కొనే ఖర్చు 90 శాతం తగ్గిపోతుంది. గిరిజన శిశువులకు వుద్దేశించి కేంద్రాల నిర్వహణకు ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని ఆయన చెప్పారు (వి. వి)

భారత్ - తూర్పుజర్మనీ విదేశాంగమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 11

నేడుదయం ఇక్కడికు వచ్చిన జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి ఆస్కార్ పిషర్ నేడిక్కడ భారత విదేశాంగ మంత్రి శ్రీ చావన్‌తో 30 నిమిషాలపాటు సంప్రదింపులు జరిపారు.

తాము చర్చించబోయే అన్ని అంశాలపైనా ఉభయ పక్షాలు ఒక అంగీకారానికి రాగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు

చర్చలు సందర్భంగా దౌత్య సంబంధాలు సంతకాలు చేయడానికి సంసిద్ధంగా వుండన్న ఒక వార్తను" శ్రీ చావన్ తెలిపారని ఆయన చెప్పారు

ఇది నాకు చాలా మంచి వార్త. గత కొలది రోజులుగా నేను ప్రయాణం చేస్తూ వున్న దున ఈ విషయం నాకు ముందుగా తెలియలేదు అని ఆయన తెలిపారు

చర్చలు జరపబోయే అన్ని అంశాలపైనా ఉభయ దేశాలు అంగీకారానికి రాగలవని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని అన్నారు

ఇరాక్ సిరియాలలో పర్యటనను ముగించుకొని పిషర్ నేడుదయం ఇక్కడకు వచ్చారు

భారత్ జి డి ఆర్. ల మధ్య సిద్ధపమస్య లేమిలేవు అయితేపరస్పర ప్రయోజనం, అంతర్జాతీయ ద్వైపాక్షిక స్వభావం గల అంశాలను తాము సమీక్షిస్తామని ఆయన తెలిపారు.

రెండు దేశాల విదేశాంగ మంత్రులు నేడుదయం జరిపిన సమావేశంలో భవిష్యత్ చర్చల కార్యక్రమాన్ని రూపొందించారు, మరో రెండు దఫాలు జరిగే ఈ చర్చలకు ఎజెండా ఏమీ లేదు,

శ్రీ చావన్‌తోపాటు ప్రధాని శ్రీమతిగాంధీ రోజా, రాష్ట్రపతి శ్రీ అహ్మదీతోనూ ఎరిక్రమలు సౌరసరఫరాల మంత్రి శ్రీ టి ఎ, పాయ్‌తోనూ పిషర్ చర్చలు జరుపుతారు

ఆయన ప్రధాని శ్రీమతి గాంధీని రేపు మధ్యాహ్నాం కలుసుకున్న తరువాత దౌత్యసంబంధం పై సంతకాలుజరుగుతాయి

విమానాశ్రయంలో స్వాగతం

ఇక్కడికు వచ్చిన వెంటనే ఢిల్లీ విమానాశ్రయంలో మాట్లాడుతూ, ఉభయ దేశాల మధ్య ఆర్థిక వాణిజ్య రాజకీయ రంగాలలో పెరుగుతున్న సహకారాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయేందుకు గల మార్గాలను అన్వేషించగలమని పిషర్ చెప్పారు.

మన దేశంలో 6 రోజులు పర్యటించే 8 మంది సభ్యులు గల ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు

విమానాశ్రయంలో విదేశాంగ మంత్రి శ్రీ చావన్, విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీపి.పి త్రివేది సోవియట్ రాయబారి మాల్త్సెవ్‌తో సహా సోషలిస్టు దేశాల రాయబారులు పిషర్‌కు స్వాగతం చెప్పారు.

ఉభయ దేశాలు దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్న తరువాత జి. డి ఆర్ విదేశాంగమంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే ప్రథమమని, అయతో జరిపే చర్చలకు భారత్ అత్యంత ప్రాముఖ్యత నిస్తున్నదని శ్రీ చావన్ చెప్పారు.

చర్చలలో అత్యంత ముఖ్యమైన ద్వైపాక్షిక, అంతర్జాతీయ సమస్యలు సమీక్షింపబడతాయి భారత్‌లో జరుగుతున్న ముఖ్యమైన ఘటనల గురించి పిషర్‌కు వివరించేందుకు మాకు మంచి అవకాశం లభించింది అని ఆయన చెప్పారు.

దీర్ఘ కాలిక ప్రాతిపదికపై సంబంధాల పటిష్ఠత

ఉభయదేశాల ప్రజల ప్రయోజనాల కనుగుణంగా భారత్‌తోగల గట్టి సంబంధాలను "దీర్ఘ కాలిక ప్రాతిపదిక"పై విస్తరింప జేసి పటిష్ఠవంతం చేసుకోవాలని తమ ప్రభుత్వం కోరుకుంటున్నదని పిషర్ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

తన గౌరవార్థం భారత విదేశాంగ మంత్రి చేసిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలపై అభిప్రాయాల మార్పిడి. ఉభయదేశాల మధ్య అన్ని రంగాలలో గల సంబంధాలు దృఢతరం మవుతున్నట్లు ధృవీకరించాయని అన్నారు.

పరస్పర ప్రయోజనకరమైనఅభిప్రాయాలను ఉభయ దేశాలు మార్పిడి చేసుకోవడం యిది కొత్తకాదు స్వాతంత్ర్యం సామాజిక పురోగతి దిశలో భారత ప్రజలు విజయవంతంగా చేస్తున్న యత్నాలను తమ ప్రభుత్వం. ప్రజలు అభినందిస్తున్నారని ఆయన అన్నారు.

భారత్‌లోని ఇటీవల పరిణామాలను జి డి ఆర్ ప్రజలు అత్యంతఆసక్తితో గమనించారు. దేశభద్రతను శాంతిని పరిరక్షించి భారత ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని శ్రీమతి గాంధీ నాయకత్వాన భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలను అత్యంత సానుభూతితో మా ప్రజలు అభినందించారు

భారత ప్రజలకు జి డి ఆర్. ప్రజల, ప్రభుత్వ సానుభూతిని, సంఘీభావాన్ని ఆయన ప్రకటించారు.

ప్రముఖ క్రీడాకారులకు "అర్జున" అవార్డులు

న్యూఢిల్లీ డిసెంబర్ 10

1974 సంవత్సరానికి 14 మంది ప్రముఖ క్రీడాకారులకు "అర్జున" అవార్డులను ప్రకటించారు టెన్నిస్ ఆటగాడు విజయ అమృతరాజ్ హాకీ ఆటగాడు అశోక్‌కుమార్ వీరిలో వున్నారు

త్వరలో జరుగనున్న ప్రత్యేక ఉత్సవంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ఈ అవార్డులను బహూకరిస్తారు

అర్జున్ అవార్డులు ఈ క్రింది వారికి లభించాయి

అథెటిక్స్ టి వి. మోహన్ శివ సాదసింగ్ బాట్‌మింటన్: దోమన్ ఘోష హాకీ, అశోక్‌కుమార్ (పు), కుమారి అజిందర్‌కౌర్ (స్త్రీ) కో-కో: నలమా చంద్రకాంత్ నర్వేకర్, టెన్నిస్ విజయఅమృతరాజ్, స్విమ్మింగ్: కుమారి మజరీభార్గవ (డైవింగ్) అనితా సూద్ (వెయిటింగ్ [illegible]) పాలివాల్: యం శ్యామసుందర రావు వెయిట్‌లిఫ్టింగ్: యస్ వెల్లస్వామి బాస్కెట్‌బాల్: అనిల్‌కుమార్ పంక్, రెజ్లింగ్, పట్‌బాల్, క్రికెట్. అంజన్‌భట్టాచార్జి

"అర్జున్" అవార్డుగ్రహీత శ్రీ శ్యామసుందర్

'అర్జున్' అవార్డు పొందిన శ్రీ యం శ్యామసుందరరావు గత 15 సంవత్సరాలుగా జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్నారు తెనాలి ప్రక్కన గల ఒకగ్రామంలో జన్మించిన శ్రీశ్యామసుందరరావు ప్రసిద్ధవాలీబాల్‌క్రీడాకారుడు శ్రీ బుచ్చిరామయ్య ప్రోత్సాహంతో వాలీబాల్ ఆటలో ప్రవేశించారు 1960 లో రాష్ట్రజట్టులో ఆడారు. 966 లో భారత జట్టుకుఎన్నికయ్యారు 1966 ఒలింపిక్స్‌లో పాల్గొనవలసిన భారత జట్టుకు ఎన్నికయ్యాడు అయితే ఆజట్టు ఒలింపిక్స్‌లో పాల్గొనలేదు ఇంతవరకు 15 సార్లు నర్పీస్‌లో ఆడారు. 1966 నుండి భారత టీములో సభ్యుడిగా కొనసాగుతున్నారు ఇన్ని సంవత్సరాలు భారత జట్టులో అడుగిడిన ఖ్యాతి యితని ఒక్కడికే దక్కింది

టెహరాన్‌లో జరిగిన ఆసియా గేమ్సులో పాల్గొన్న భారత జట్టులో, పారిస్ విశ్వవిద్యాలయ జట్టుపై 1970లో భారత్‌లో జరిగిన టెస్టు మాచ్‌లలో పాల్గొన్నారు. శ్రీ శ్యామ్ ఆటీ రిపుండిర ఎపెన్స్ డిఫెన్సులు సమ స్థాయిలో అడగలరు ఆట స్థలంలో ఎలా వెలువం ఎప్పుడూ ఎంతటి తొట్రుపాటు లేదు శ్యామసుందర్‌కు అర్జున్ అవార్డు రావటం ఆశ్చర్యకరం కాదు ఇంతకాలం రాకపోవటం ఆశ్చర్యకరం

37 సంవత్సరాల శ్యామ్‌కు ఆంధ్రప్రదేశ్‌లో కన్నా కేరళలో ఎక్కువ మంది అభిమానులున్నారంటే అతిశయోక్తికాదు కేరళలో అతనిచేత పావులు ప్రారంభోత్సవాలు చేయించారు

పాటియాలాలోని "నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు"లో వాలీబాల్ కోచ్‌గా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైన శ్యామ్ దక్షిణ మధ్య రైల్వేలో ప్రస్తుతం సికింద్రాబాదులో పని చేస్తున్నారు అంటు టి నూ అకౌంట్స్ సెక్షన్‌లో పరిమితం చేస్తారు

ఉత్తమ క్రీడాకారులైన వారికి యిచ్చే ప్రోత్సాహం కల్గిం చే అవకాశాలు తెలుగు దేశంలో ఎలా వున్నాయో తెలియటానికి ఇది యిప్పుడునక

—సత్య



సభలు-సమావేశాలు

ఖమ్మం తాలూకా ఖమ్మం పట్టణ కమ్యూనిస్టు సమితి ఎన్నికల సరియుక్త సమావేశం యీ నెల 18 వ తేదీ ఉదయం 12 నుంచి "సర్వస్వభవన్"లో జరుగుతుంది

* * *

తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గ అత్యవసర సమావేశం యీనెల 14 తేదీ మధ్యాహ్నం 2 గం॥లకురాజమండ్రిలో జరుగుతుంది

* * *

వరంగల్‌జిల్లా యువజన విద్యార్థి సమాఖ్యల విస్తృత కార్యవర్గ సమావేశం ఈనెల 14 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు వరంగల్ పార్టీ కార్యాలయంలో జరుగుతుంది

* * *

ఈనెల 14 వ తేదీ సైదాపురంలో నెల్లూరుజిల్లా రాపూరు తాలూకా వ్యవసాయ కార్మిక సదస్సు జరుగుతుంది

* * *

ఈ నెల 15వ తేదీ రాజమండ్రిలోని ఆయుర్వేద భవనంలో ఆంధ్రప్రదేశ్ సామూ బ్రాహ్మణసంఘ సమావేశం జరుగుతుంది

* * *

ఈ నెల 13 14 తేదీలలో నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ హింది ప్రచార మహాసభలు జరుగుతాయి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం వి కృష్ణారావు అధ్యక్షత వహిస్తారు.

* * *

ఆంధ్రప్రదేశ్ సహాదియా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఈనెల 65 ఖమ్మం జిల్లా యిల్లందులో సమావేశమవుతుంది

బాలిక అపహరణ

పెద్దాపురం డిసెంబరు 11

పెద్దాపురం తాలూకా ముకుందవరం గ్రామంలో ఇటీవల గుత్తులజ్యోతి అనే పదేళ్ళ బాలికను చెల్లిదుకూరి వెంకయ్య అనే కాలేజీ విద్యార్థి అపహరించాడు ఆ పాప వద్ద 3 కాసుల బంగారుగొలుసు, 15 తులాల వెండి పట్టాలు ఉన్నాయి

ఈ విషయం పెద్దాపురం పోలీసులకు జ్యోతితల్లి వీరమ్మ రిపోర్టు ఇచ్చింది అనంతరం వీరమ్మ భర్త వెంకట్రావు ఎస్.పి కి జిల్లా కలెక్టరుకూ ఈ విషయం తెలిపారు

తమ పాప అసలు బతికివుందో లేదో అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. (వి.వి.)

సంస్మరణ



కామ్రేడ్ రావి సుబ్బారావు

సుప్రసిద్ధ న్యాయవాది అభ్యుదయవాది కామ్రేడ్ రావి సుబ్బారావు 1971 డిసెంబరు 12 న ఆకస్మికంగా మృతి చెందారు.

కమ్యూనిస్టుపార్టీ, అఖిల భారత శాంతిసంఘం ఇతర ప్రగతిశీల ఉద్యమాలతో ఆయన మమేకం అయ్యారు శాంతి ఉద్యమ ప్రతినిధిగా హెల్సింకీ మహాసభకు 1965 లో హాజరైనారు. సోవియట్ యూనియన్‌లో కూడా పర్యటించారు

కామ్రేడ్ సుబ్బారావు రాష్ట్ర ఇస్కస్, శాంతి సంఘీభావ సంఘాల ఉపాధ్యక్షులుగాను ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి [illegible] హిస్తున్న నక్సలైట్ ఖైదీల లీగల్ డిఫెన్సు కమిటీ ఛైర్మన్‌గాను [illegible] సమితి గవర్నింగ్‌బాడీ సభ్యులుగాను పని చేశారు ప్రజాతంత్ర న్యాయవాదుల సంఘ రాష్ట్రశాఖ స్థాపకుల్లో ఆయన ఒకరు

కామ్రేడ్ సుబ్బారావు కృష్ణాజిల్లా దివి తాలూకా నాగాయలంకలో 1911 వ సంవత్సరంలో జన్మించారు విద్యార్థి ఉద్యమంలో ప్రముఖంగా పనిచేశారు యువజనసంఘాలు నెలకొల్పి గ్రామాల్లో మూఢాచారాలకు, చెడు అలవాట్లకు వ్యతిరేకంగా కృషిసల్పారు. విద్యాభ్యాసం తరువాత బందరులో ప్లీడరుగా పని చేస్తూ కమ్యూనిస్టుపార్టీ అప్పగించిన కేసులను అతి చాకచక్యంగా నిర్వహించారు 1948 50 లో పోలీసులు పెట్టిన అనేక కుట్ర కేసులు హత్య కేసులను చాలా ఉద్యుతో నడిపారు.

పుచ్చలపల్లి హరిజనులపై గ్రామ పెత్తందార్ల దౌర్జన్యం

గూడూరు, డిసెంబరు 11

నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా పుచ్చలపల్లిగ్రామ సమీపాలోని దెయ్యాలదిబ్బ హరిజనులపై పుచ్చలపల్లి, సిద్దవరం పెత్తందార్లు ఈనెల 6 న దాడిచేసి ఆయుధాలతో గాయపరచారు

ఆ గ్రామంలో 70-1 సర్వే నెంబరుగల 3 50 సెంట్లు బంజరు భూములను మూడు కుటుంబాల హరిజనులు (1) ముమ్మిడి చెంగయ్య (2) బదిరి వీరయ్య (3) ముమ్మిడి పోలయ్య అనువారలు 5 సం॥ల నుంచి సాగు చేస్తూ ప్రభుత్వానికి శిస్తులు చెల్లిస్తూ వున్నారు పై గ్రామ హరిజనులు వ్యవసాయ కార్మిక సంఘంలో చేరి సంఘ నిర్మాణము చేసుకోవడం ప్రారంభించారు

దీనిని పై గ్రామాల పెత్తందార్లు అయిన దుప్పూరు చెంచు నరసారెడ్డి, దుప్పూరు రామలింగారెడ్డి,దుప్పూరు సుబ్బరాఘవరెడ్డి పాపిరెడ్డి మస్తానిరెడ్డి పాదిరి శివారెడ్డి పాదిరి రామిరెడ్డి పుచ్చలపల్లి గ్రామాధికారి వేగూరు కృష్ణారెడ్డిగార్ల నాయకత్వం క్రింద సుమారు 100 మంది కర్రలతో, గొడ్డళ్ళతో పొలం దున్నుతున్న వారి మీద దాడిచేసి మడకలు విప్పుతున్నారు. దున్నే వారు అందుకు నిరాకరించగానికొట్టి మడకలు విప్పివేశారు మడకలు విప్పివేస్తూ సంఘానికి చెప్పుకోండి, సంఘం వాళ్ళు భూములిస్తారని బండబూతులు తిడుతూ దున్నుతున్న పశువులను వాగళ్ళతో సహా తీసుకెళ్ళారు.

పై విషయాన్ని 6 వ తేదీ రాత్రి 9 గంటలకు కమ్యూనిస్టు పార్టీ నాయకులైన శ్రీ సి వి. సుబ్బయ్య శ్రీ షేక్ అబ్దుల్‌ఖాదర్‌లు గూడూరులో వున్న డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటును కలుసుకొని, హరిజనులకు జరిగిన అన్యాయాన్ని గురించి రిపోర్టు యిచ్చారు డిప్యూటీ సూపరింటెండెంటు జవాబు యిస్తూ కోట పోలీసులద్వారా తగు చర్యలు తీసుకునేటట్లు ఏర్పాటు చేస్తామన్నారు (వి వి

అంగోలా

(1 వ పేజీ తరువాయి)

[illegible] హిసనర లేందుకు ప్రత్యక్షంగా సహాయం చేస్తున్నదని పేర్కొన్నారు

అంగోలా సమస్యపై అంతకుముందు అమెరికా రాయబారి డేనియల్ మొయినిహాన్ సోవియట్ పై ఆరోపణలపట్ల తీవ్రఅభ్యంతరాన్ని తెలిపారు

కొన్ని ఆఫ్రికాదేశాలు ప్రత్యేకించి అమెరికా [illegible] చేసిన ఆరోపణలతో దక్షిణాఫ్రికా జాతి వివక్షవాదులు అంగోలా [illegible] [illegible] వ్యతిరేకంగా [illegible] అంగోలాకు అమెరికా ఆయుధాలు అందజేస్తున్నది, అమెరికాకు చెందిన ప్రైవేటు [illegible] అంగోలాలో [illegible] ప్రయత్నిస్తున్నదనే అమెరికా ఆరోపణ ఒక పెద్ద అబద్ధమని టాటాక్ స్పష్టంచేశారు.

ఈ తీర్మానం చర్చల సందర్భంగా దక్షిణాఫ్రికా యొక్క దురాక్రమణను [illegible] ఆఫ్రికా దేశాలు [illegible] దక్షిణాఫ్రికా సాయుధ దళాలతో మొత్తం విదేశీ జోక్యాన్ని ఖండించాలంటూ [illegible] ఒక సవరణను ప్రతిపాదించింది

చర్చ చివరిలో అన్ని సవరణలు ఉపసంహరించి ఎక్స్ రాజకీయ కమిటీ సవరించిన తీర్మానాన్ని 10-15 ఓట్లతో ఆమోదించారు 16 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు

చైనా ప్రతినిధి లైయిలి మాట్లాడుతూ సోవియట్ ప్రతినిధి చేసిన విమర్శలన్నీ నిరాధారమైన వన్నారు అంగోలాలో ప్రస్తుత పరిస్థితికి సోవియట్ యూనియన్ ప్రధాన కారణమని ఆరోపించారు

అమెరికా రాయబారి సోవియట్ ప్రతినిధి విమర్శలకు సమాధాన మివ్వకుండా దాటవేశారు

దీనిపై సోవియట్ చెబుతానని అమెరికా ప్రతినిధి అన్నారు

దీనిపై జాకబ్‌మాలిక్ మాట్లాడుతూ అసెంబ్లీలో తన ప్రశ్నలకు సమాధానమివ్వడంలో అమెరికా అభిప్రాయాన్ని చెప్పనందున అమెరికా ప్రతినిధి విలేకరులసమావేశం మొయినిహాన్ ఏర్పాటుచేసుకుంటున్నారన్నారు

తీర్మానం వివరాలు

దక్షిణాఫ్రికాపై చర్చల అనంతరం జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం జాతివివక్ష ప్రభుత్వంతో వాణిజ్యం చేయవద్దని భాగస్వామ్యదేశాలను కోరుతుంది

దక్షిణాఫ్రికాతో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ పశ్చిమజర్మని జపాన్, ఇటలీలు వ్యాపారం చేస్తున్నాయి జాతి వివక్ష ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమాలకు పూర్తి సహాయాన్ని తీర్మానంలో ప్రకటించారు

అమెరికా రాయబారి కుహనా పండితుడు

చర్చలో పాల్గొన్న క్యూబా రాయబారి మాట్లాడుతూ అమెరికా ప్రతినిధి ప్రొఫెసర్ డేనియల్ మొయినిహాన్ ఒక కుహనా పండితుడని విమర్శించారు.

ఈ విమర్శకు క్షమాపణ చెప్పాలని అమెరికా డిమాండును ఆయనతిరస్కరించారు

ఒక కుహనా పండితునికి మానసిక సంతృప్తి నిచ్చేందుకుగాను అంగోలాపై ప్రవేశపెట్టిన సవరణను ఆమోదించటం జరగదని ఆయన ప్రకటించారు

రు. 6½ లక్షల విలువైన కేసరి పప్పు స్వాధీనం

—విజయనగరంలో

విజయనగరం, డిసెంబరు 10

ఇటీవల విశాఖపట్నం విజిలెన్సు శాఖ వారు విజయనగరంలోని ఒక వర్తకుని గోదాను, షాపులపై దాడిచేశారు.

ఈ సందర్భంగా 6 లక్షల 50 వేల రూపాయల ఖరీదు చేసే మూడు వందల బస్తాల కేసరి పప్పును అధికార్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ పప్పు కందిపప్పులో కలుపుతారు. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమయింది.

స్థానిక ఆరోగ్యశాఖవారు ప్రతిరోజు షాపులలో వున్న వస్తువులను శాంపిల్సుగా చూస్తున్నారు. కాని వారు ఎలాంటి సరకులను శాంపిల్సు చూస్తున్నారో తెలియటం లేదు.

కావున ఇప్పటికైనా ఆరోగ్యశాఖవారు తనిఖీచేసి కల్తీ సరకులను పట్టుకొని, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆరోగ్యశాఖాధికారులు సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా ఆరోగ్యశాఖా మంత్రికి స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయీస్ 10 వ మహాసభలు

విజయనగరం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఎంప్లాయీస్ అసోసియేషన 10 వ మహాసభలను ఇటీవల కార్మిక నాయకులు యం.ఎ. భద్రం ప్రారంభించారు

సభకు అసోసియేషన అధ్యక్షులు శ్రీ వి. జయంతి సీతారామారావు అధ్యక్షత వహించారు. సహాయ కార్యదర్శి శ్రీ వి. కృష్ణంరాజు అందరికి స్వాగతం పలికారు.

శ్రీ యం.ఎ. భద్రం మాట్లాడుతూ నేడు దేశంలోని మితవాదులు, అభివృద్ధి నిరోధకులు సోషలిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గ ప్రయోజనానికి వ్యతిరేకంగా తయారై [illegible] ప్రపంచంలో ఫాసిస్టు శక్తులకు ప్రోత్సాహమిస్తున్నారని వారికి వ్యతిరేకంగా నేడు కార్మికవర్గం పోరాడి వారి ఆటలను అరికట్టాలన్నారు.

ప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎ. సుందరరావు ప్రసంగిస్తూ కేవలం మనం జీతాల కొసమే కాకుండ ఈ నాడు దేశంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పేద వ్యవసాయ కూలీలకు కార్మికులకు ఉపయోగపడేలా బ్యాంకింగ్ వ్యవస్థను మార్చటానికి కృషి చేయాలన్నారు ప్రస్తుతం అమలులో వున్న కో-ఆపరేటివ్ బ్యాంకుల విధానంలో మార్పు రావాలన్నారు.

బ్యాంక్ ఉద్యోగులకు హౌసింగ్ కాలనీ కట్టించాలని, ఇంటి అలవెన్సులను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు దేశంలోని ఫాసిస్టుశక్తులకు వ్యతిరేకంగా, ఆర్థిక కార్యక్రమానికి తోడ్పాటుగా మొత్తం కార్మికవర్గం పోరాడాలన్నారు.

మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుగా శ్రీ జయంతి సీతారామయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ బి. శ్రీరాములు ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. ఆర్. నారాయణరావు సహాయ కార్యదర్శిగా శ్రీ వి. కృష్ణంరాజు కోశాధికారిగా శ్రీ జి. మాధవరావు మరో 16 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆర్. నారాయణ వందన సమర్పణతో సభా కార్యక్రమాలు ముగిశాయి

తోలుబొమ్మలాట ప్రదర్శన

స్థానిక శ్రీ గీతా నృత్య కళా మందిర్ ఆధ్వర్యాన ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆచార్య శ్రీ యం. వి. రమణమూర్తి, సీతాలక్ష్మి బృందం (మద్రాసు) చే సాంప్రదాయకమైన తోలుబొమ్మలాట ప్రదర్శన ఇటీవల జరిగింది.

ఈ సందర్భంగా మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ బి. వెంకోబా అధ్యక్షతన సభ జరిగింది.

సభలో శ్రీ పి. వి. రమణయ్య మాట్లాడుతూ ఈ తోలుబొమ్మలాట సాంప్రదాయకమైన యక్షగానమన్నారు

ఆచార్య శ్రీ యం. వి. రమణమూర్తి ప్రసంగిస్తూ నేడు ఆంధ్ర ప్రదేశ్ లో ఈ కళల పట్ల ప్రజలు ఆదరణ చూపడం లేదన్నారు

శ్రీ డి. వై. సంపత్ కుమార్ మాట్లాడుతూ శ్రీ మూర్తి కళా నైపుణ్యాన్ని శ్లాఘించారు

అక్రమార్జనపరులకు ఆఖరి అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 10

నేరాలు చేసిన పౌరులు తిరిగి సాధారణ జీవనంలోకి వచ్చేందుకు స్వచ్ఛంద వెల్లడి పథకం "చిట్టచివరి అవకాశం" అని కేంద్ర ఆదాయపన్నుల శాఖ మంత్రి ప్రణాబ్ ముఖర్జీ [illegible] అన్నారు

ఆదాయపు పన్ను నిపుణులైన న్యాయవాదుల సమావేశాన్నుద్దేశించి ఆయన ప్రసంగించారు. తమ క్లైంట్ల వ్యవహారాలను చక్కదిద్దుకొని మంచి పౌరులుగా మెలిగేందుకు న్యాయవాదులు సహాయపడాలన్నారు

ఖరీదైన నివాస ప్రాంతాలలో ఇటీవల సర్వే చేయగా దాచిపెట్టిన ఆదాయమంతా [illegible] తదితరాలకై వెచ్చింపబడినట్లు వెల్లడయిందన్నారు.

రాజమండ్రి వీధుల్లో పేరుకుపోయిన పెంట కుప్పలు

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 9

రాజమండ్రి పట్టణంలో పెంట కుప్పలు పలు ప్రాంతాలలో పర్వతాలలా పెరిగి పోతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఆ పెంట కుప్పల్ని, కోళ్ళు పందులూ యథేచ్ఛగా చిందర వందర చేసి ఆయా ప్రాంతాల్ని చాలా కల్మషంగా తయారు చేస్తున్నాయి. [illegible] కంపు, అనారోగ్య వాతావరణం క్రమంగా పెరిగిపోతూంది.

ఉన్న మున్సిపల్ బండ్లు సక్రమంగా పనిచేయక అవసరమైనన్ని బండ్లులేక ఈ రకమైన గలీజు విపరీతంగా పెరుగుతోంది.

మున్సిపల్ అధికార్లకి కొన్ని ఇతర విషయాలమీద వున్న ఆసక్తి ప్రజల ఆరోగ్యంపట్ల బొత్తిగా కనిపించటంలేదని ప్రజలు బాహాటంగా అంటున్నారు. మునిసిపల్ అధికార్లు వెంటనే కదిలి ప్రజల అనారోగ్యానికి మూలకారణమైన పెంటకుప్పల్ని ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు తీసుకుని, ప్రజలు రోగాల బారి పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరిక.

అర్బన్ బ్యాంకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎన్నిక

ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ పొన్నాడ వెంకటాద్రి ఇటీవల మరణించిన కారణంగా బ్యాంకి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా శ్రీ మట్టి స్వామినాయుడు. శ్రీ కొండేటి రామచంద్రరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ తాడిమళ్ళ తాతారావు ఇంటివద్ద జరిగిన అభినందన సభలో బ్యాంకి సంతరించుకున్న ఉన్నత సాంప్రదాయాలను పాటిస్తూ బ్యాంకి పురోభివృద్ధికి కృషి చేయగలమని శ్రీ స్వామినాయుడు, శ్రీ రామచంద్రరావులు చెప్పారు.

పట్టణంలో దొంగల బెడద

రాజమండ్రి పట్టణంలో పలు ప్రాంతాలలో దొంగల బెడద విపరీతంగాపెరిగిపోయి ప్రజలు అనేక కష్టాలకు గురవుతున్నారు గోదావరి స్టేషను, కోటిపల్లి బస్‌స్టాండు గోకవరం బస్‌స్టాండు మెయిన్ రోడ్డులలో జేబుదొంగతనాలు, విపరీతంగా పెరిగాయి.

అంతేగాక సైకిల్ దొంగతనాలు కూడా విపరీతంగా పెరిగి పలువురు ఇబ్బందులకు గురౌతున్నారు.

తగినంత సిబ్బంది లేనికారణంగా నేరాలను అరికట్టడానికి సాధ్యం కావటంలేదని పోలీసుశాఖ వాదన చిరకాలంగా వుంది. కేవలం నూటయాభై మంది పోలీసులతో నేరాల్ని అరికట్టడం కష్టసాధ్యమే. పట్టణ జనాభా వైశాల్యం పెరిగినా దానికనుగుణ్యంగా పోలీసుసంఖ్య పెరగలేదు.

కాని ఉన్న సంఖ్యలోనే నేరాల్ని అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నారా అన్న ప్రశ్న పలువురు వేస్తున్నారు. ఈ ప్రశ్నలో కొంత నిజం వుందనిపిస్తోంది. ఏది ఏమైనా పోలీసు అధికార్లు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని ఉన్న దానిలోనే సమర్ధవంతంగా పనిచేసే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

మున్సిపల్ ఉద్యోగులకు డి. ఏ పెంపుపట్ల హర్షం

నెల్లూరు, డిసెంబరు 6

1976 సంవత్సరానికి సంబంధించి యితర ఉద్యోగులకు మాదిరిగా మున్సిపల్ ఉద్యోగులకు కూడ డి ఏను పెంచుతూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపట్ల మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ యం. వి. సుబ్బారెడ్డి హర్షం ప్రకటించారు

1974 డి. ఏ మెర్జర్ స్కేళ్ళను యివ్వడంలో జరుగుతున్న అసాధారణ జాప్యం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఈ స్కేళ్ళకు సంబంధించి వెంటనే ఆయా శాఖల ఉత్తర్వులు జారీ చేసేలా చూడవలసిందిగా ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు

శ్రీ టి. సత్యనారాయణ హర్షం

నర్సీపట్నం, డిసెంబరు 10

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు పెంచిన కరువుభత్యం స్థానిక సంస్థలైన పంచాయతీ ఉద్యోగులకు వర్తింపచేయటం హర్షదాయకం

లోగడ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు పెంచిన కరువుభత్యాన్ని స్థానిక సంస్థల ఉద్యోగులకు వర్తింపచేస్తూ కొత్తగా పెంచిన కరువుభత్యం గ్రామ పంచాయతీ ఉద్యోగులకు కూడా వర్తింపచేస్తూ ప్రకటించవలసిందిగా నర్సీపట్నం పంచాయతీ పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు

జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ హర్షం

హైదరాబాదు డిసెంబరు 10

అదనపు కరువుభత్యం హెచ్చించినందుకు ప్రస్తుతం యిస్తున్న రు. 75 ఇంటి అద్దె అలవెన్సు రు. 150 లకు హెచ్చించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేసింది.

పై చర్యకు ముఖ్యమంత్రికి అభినందనలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు మంజూరు చేసిన కరువుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా పెంచగలరని అసోసియేషన్ ఆశాభావం వ్యక్తం చేసింది.

జంటనగరాలలో కొత్త రేషన్ కార్డులు

హైదరాబాద్, డిసెంబరు 10

జంటనగరాలలో కొత్త రేషన్ కార్డులు ఆయా చౌకడిపోల, సూపర్‌బజార్ లలో యీ నెల 15 తేదీ నుండి రెండు దఫాలుగా బట్వాడా చేస్తామని ప్రధాన రేషనింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

ఏ ఏ తేదీలలో కొత్త కార్డులిచ్చేది తెలిపే వాల్‌పోస్టర్లను కార్డులిచ్చేచోట్ల ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

జంటనగరాల చుట్టుపక్కల గ్రామాలలో రేషన్ కార్డులున్నవారు కొత్త కార్డులను తీసుకునేలోగా డిసెంబర్ కోటాలను పాత కార్డులమీదనే తీసుకోవాలి. పాత కార్డులతో పాటు 50 పైసలు చెల్లించి కొత్త కార్డులను తీసుకోవాలని ప్రకటన తెలిపింది. (ఎ. పి)

దాసరి, పూసల తెగల అభివృద్ధికి సత్వర చర్యలు

జిల్లా మహాసభలో విజ్ఞప్తి

గూడూరు, డిసెంబరు 10

వెనుకబడిన కులాలైన దాసరి, పూసల తదితర తెగలవారు సామాజికంగా, ఆర్థికంగా అతి నికృష్టమైన జీవితాలు గడుపుతున్నందున వారి సత్వర అభివృద్ధికై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని శ్రీ సి. సి. సుబ్బయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గత నెల 23 న నెల్లూరుజిల్లా గూడూరు మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో జరిగిన జిల్లా పూసల సంఘ మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు

ఇటువంటి జిల్లా మహాసభ ఆంధ్రలో జరగడం యిదే ప్రథమం.

ఈ సభకు ఉదయగిరి కావలి ఆత్మకూరు మొదలైన అన్ని తాలూకాల నుండి 209 మంది ప్రతినిధులు హాజరయ్యారు. హైదరాబాదు సిటీ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి గంగారాం, కార్యదర్శి శ్రీ యం గణేశంలు హాజరయ్యారు.

ఆహ్వాన సంఘం తరపున శ్రీ జెంపేటి మునిస్వామి పై తెగల దుర్భరంగావున్న దుస్థితి పరిస్థితులను వివరించారు.

ఇంకా ప్రతినిధులు సిటీ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పై తెగల స్థితి గతులను వివరించారు

తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడానికి వీలుగా సంఘాల నిర్మాణాన్ని పెంపుచేయాలని శ్రీ సుబ్బయ్య పిలుపు యిచ్చారు.

అనంతరం, 21 మందితో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది

అధ్యక్షులుగా శ్రీ సి సి సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ గోంది రత్నయ్య, కార్యదర్శిగా శ్రీ జెంపేటి మునిస్వామి. సహాయ కార్యదర్శిగా శ్రీ నిడిగింటి వెంకటస్వామి కోశాధికారిగా శ్రీ పిల్లి వెంకటరమణయ్య మరో 16 మందిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

మంగళగిరిలో అంజుమన్ సంస్థ ఎన్నికలు

మంగళగిరి డిసెంబరు 7

మంగళగిరి పట్టణ అంజుమన్ - యి హిమాయత్ - ఇస్లాం సంస్థకు యిటీవల ఎన్నికలు జరిగాయి.

మొత్తం 10 సీట్లకుగాను 32 మంది పోటీ చేశారు

ఈ ఎన్నికలు కోర్టు రిసీవర్ ఆధ్వర్యాన నిర్వహింపబడినవి.

మొత్తం 1241 ఓట్లకుగాను 1044 మంది ఓటింగ్ చేశారు

కాని ఒక వర్గంవారు "స్టే" తెచ్చినందున లెక్కింపును నిలిపివేశారు.

(ఎ పి)

మెట్టభూములకు శిస్తు రెమిషన్: ముఖ్యమంత్రికి అనంతపురంజిల్లా కమ్యూనిస్టుసమితి మెమొరాండం

అనంతపురం, డిసెంబరు 10

అతివృష్టివల్ల జిల్లా అంతటా మెట్ట పైర్లన్నీ పాడయిపోయినందువల్ల శిస్తు రెమిషన్ ప్రకటించాలని కోరుతూ అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి రాష్ట్ర ముఖ్యమంత్రికి మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

మెమొరాండంలో ఇలా వుంది:

కొర్రపంట కోతల సమయంలో వర్షాలు ఎడతెరిపి లేకుండ రావడం మూలంగా నీళ్లలో కోతలు కోయలేక పండినపంట పాడైపోయింది పైగా పైరుకాలువపడిపోయినవి నాలుగు, అయిదు అణాలకంటె పంట ఎక్కువకాలేదు. సజ్జ పంట గూడా పాడయి పోయినది. వేరుశెనగ కాయలు మణుగు 1 కి రు 30లు పెట్టుబోసి విత్తనం వేసినాము. ప్రారంభంలో బాగున్నప్పటికి రానురాను అధిక వర్షాలవల్ల చెట్లు పెరిగిపోయి కాపు లేదు తెగుళ్ళతో నల్లబడిపోయి కొన్ని ప్రాంతాలలో ఎరువులవేతకు గూడా ఏవిధి రాకుండా పోయినది

ఇది 4 అణాలు కంటే ఎక్కువ పంట పండలేదు జిల్లాలో యీ పంట దాదాపు ఆరు లక్షల ఎకరాలు వేసినారు. యిది ప్రధానమయిన పంట. ఈ పంట పండకపోవటంవలన రైతులు తీవ్రమైన నష్టానికి గురివుతున్నారు. అలాగే ప్రత్తి పండలేదు. ధర లేదు. మిరపపంట అధిక వర్షాల వలనను తెగుళ్ళతోను తీవ్రంగా దెబ్బతిన్నది. వరి పైరుగూడా తెగుళ్ళకు గురి అయినది. మొత్తంమీద మెట్ట పైర్లన్నీ పాడయిపోయి, రైతులు చాలా బాధపడుతున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే దిగువచర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం

జిల్లా అంతటా మెట్టభూములకు శిస్తు రెమిషన్ ప్రకటించాలి.

వాణిజ్య పంటలపై వేసిన పన్నును ఈ సంవత్సరానికి రద్దుచేయాలి.

లెవీ పరిమితిని 1 ఎకరానుంచి 5 ఎకరాలకు పెంచాలి తెగిపోయిన చెరువులను వెంటనే బాగుచేయించాలి. పడిపోయిన ఇళ్ళు మరమ్మతు చేసుకోడానికి పేదలకు ఉచితంగా డబ్బు మంజూరు చేయాలి

శ్రీశైలం ప్రాజెక్టును బహుళార్థక ప్రాజెక్టుగా మార్చాలి.

బ్యాంకులు రైతాంగానికి పదివేల పేద ప్రజానీకానికి అప్పు లివ్వడానికి సిబ్బందిని బాగా పెంచవలెను. బ్యాంకులు అప్పు లిచ్చే పద్ధతులను సులభతరం చేయాలి

సహకార సంస్థలలో 10 ఎకరాల లోపు వారికి 100 కి 75 శాతం అనే షరతును 20 ఎకరాల వరకు పెంచవలెను

రైతులు పండించే పంట ధరలు తగ్గినవి గనుక రసాయనిక ఎరువుల ధరలు తగ్గించవలెను

ఆర్థిక కార్యక్రమం అమలుకు విజ్ఞప్తి

ఇల్లు స్థలాలు, శివాయిజమా పట్టాలు ఇవ్వడంలో విపరీతమైన జాప్యం జరుగుతూనే వున్నది దీనికి కారణం ప్రధానంగా తాలూకా ఆఫీసులలో సిబ్బంది తక్కువ వున్నందున వారికి మామూలు కార్యక్రమమే భారమైపోతున్నది అందువలన తాలూకా ఆఫీసులలో సిబ్బందిని ఎక్కువచేసి పేద ప్రజలకు అత్యవసర ఆర్థిక కార్యక్రమము తీవ్ర త్వరగా అమలు జరిపించవలెను

ఈ డిమాండ్లను ఆమోదించి వెంటనే అవసరమయిన కార్యక్రమాలు ప్రారంభించవలసిదిగా విజ్ఞప్తిచేస్తున్నాం

ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పుట్టపర్తి సాయిబాబాను దర్శించుకుని అనంతపురంవచ్చిన సందర్భంగా ఆయనకు మెమొరాండం అందజేశారు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సదాశివన్, సహాయ కార్యదర్శి శ్రీ వెంగమనాయుడు మెమొరాండం అందజేశారు.

బ్లూనైల్ రెస్టారెంట్ & బార్

విజయవాడ-2, ఫోన్ : 61000 & 73020

ద్వితీయ వార్షికోత్సవ సందర్భముగా మా ఖాతాదారులు, శ్రేయోభిలాషు లందరకు శుభాకాంక్షలు అందచేస్తూ

12-12-75 ఉ॥11 నుండి రా॥11గం॥ల వరకు

Expertly brewed from the finest malt and imported hops
Sicadel
Lager Beer
650 ml
Brewed and bottled by Sica Breweries Ltd. Pondicherry

"సికా బ్రెవరీస్" పాండిచేరి వారు సగౌరవంగా సమర్పించు "సికాడెల్" బీర్ ప్రతి రెండు బాటిల్స్ ఖరీదుకు ఒక బాటిల్ ఉచితం మరియు ఇంకా ఎన్నో ఆకర్షణీయమైన ఉచిత బహుమతులు.

ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొనండి !



నడుము నొప్పా?

బాధ నివారణ కోసం అయొడెక్స్ రుద్దటం అవసరం

ఇతర ఆయింట్‌మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని యివ్వవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని యిస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.

కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్‌మెంట్, అయొడెక్స్.

అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

లింటాస్-IODEX.1-75 TL

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?

మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పుదినుసులు మరియు యితర పైరులు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు !



వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి. శ్రేష్టమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది. ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది. కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి. మరి, వరి తదితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడుటకు శ్రేష్టమైన ఎరువు.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో లేక నత్రజని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియం కూడ ఉంది.



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి :	గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి:
వీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.	గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది. కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి :

చేనుకు చేవ, రైతుకు రొక్కం— గ్రోమోర్

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003

coromandel gromor

AIYARS-CF-428 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.

వచ్చే సంవత్సరం రాష్ట్రానికి రు. 300 కోట్లతో ప్రణాళిక

— ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 10

రాష్ట్ర సర్వతోభివృద్ధిని సాధించేందుకు వచ్చే సంవత్సరం రు. 300 కోట్లతో వార్షిక ప్రణాళికను రూపొందిస్తామని రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్యమంత్రి తెలియజేశారు.

తాను పదవిలోకి వచ్చినపుడు వార్షిక ప్రణాళికా పెట్టుబడులు రు. 9[illegible] కోట్లు మాత్రమేనని అన్నారు. ఆ తరువాత ప్రణాళికా పెట్టుబడులను పెంచడం జరిగిందని చెప్పారు.

సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

గోదావరి జలాల వివాదంపై కుదుర్చుకున్న ఒప్పందాలను స్వార్థపర వర్గాలు విమర్శిస్తున్నాయని ఆయన అన్నారు. విమర్శలను త్రిప్పికొడుతూ ఒప్పందాలను ఆయన సమర్థించారు. ఇటీవల కుదుర్చుకున్న ద్వైపాక్షిక ఒప్పందాల మూలంగా లభించే నీటిని వినియోగించుకునేందుకు 30 సంవత్సరాలు పడుతుందని అన్నారు.

డిసెంబరు 19 న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ సమక్షంలో ఒప్పందాలపై మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు సంతకాలు చేస్తాయని అన్నారు. తాను ఈ సమావేశానికి హాజరై తిరిగి వచ్చిన తరువాత అవసరమైతే ఈ ఒప్పందాలపై ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేయగలదని అన్నారు.

ఖమ్మంలో అభినందన సభ

ఖమ్మం, డిసెంబరు 10

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తన రెండేళ్ళ పాలనలో ఎన్నో ప్రగతిశీల చర్యలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపారని వక్తలు ఇక్కడ ప్రశంసించారు.

రెండేళ్ళ పాలన సందర్భంగా జరిగిన అభినందన సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా కాంగ్రెసు నాయకులు వెంగళరావు శ్రేయోభిలాషులైన శ్రీ జె. కొండలరావు ప్రసంగిస్తూ రాష్ట్రం అనేక చిక్కుల్లో ఉన్నపుడు వెంగళరావును ప్రధాని శ్రీమతి గాంధీ నియమించిన విషయం గుర్తుచేశారు. ఈ రెండేళ్ళలో ఆయన ఎన్నో ఇబ్బందులను అధిగమించి అనేక సమస్యలు పరిష్కరించారు. పేదలకు ఇళ్ళ స్థలాలు, భూముల పంపకం, నదీ జలాల సమస్యల పరిష్కారం వంటి ఎన్నో జరిగాయి కాని ఈ చర్యలను చూడలేనివారు కొందరున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు విభేదాలను విస్మరించి పంటలపై హక్కులు సాధించుకోవాలని అన్నారు.

జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోర్యా, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఉడతనేని సత్యం, శ్రీ వీరవల్లి నరసింగరావు, శ్రీ నాదెళ్ళ శంకరరావు, శ్రీ తాలూరు లక్ష్మీనరసయ్య ప్రసంగించారు. శ్రీ వెంగళరావు ఖమ్మంజిల్లాకు చెందిన వ్యక్తి కావడం మనకు గర్వకారణమని అన్నారు.

మొదట శ్రీ ఖాదర్ అలీ స్వాగతం పలికారు.

భావసమైక్యతను పటిష్టం చేయాలి

ఏలూరులో శ్రీ మండలి ఉద్బోధ

ఏలూరు డిసెంబరు 10

రాష్ట్ర ప్రజలమధ్య భావసమైక్యతను పటిష్టం చేయాలని విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ఇక్కడ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పదవిని చేపట్టి రెండేళ్ళయిన సందర్భంగా గాంధీ మండపం వార్డు కాంగ్రెసు యూత్ శాసన సభ్యులు శ్రీ పాలే వెంకటనారాయణ అధ్యక్షత జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

విచ్ఛిన్నకర ఉద్యమాల ఫలితంగా వచ్చిన నష్టం [illegible] కృష్ణా గోదావరి [illegible] ముఖ్యమంత్రి [illegible] ప్రాంతాల [illegible] 10 కోట్ల [illegible] 8 నెలల [illegible] కోట్లు [illegible] 60 కోట్లు [illegible]

భూస్వాముల కుట్రలు

అనంతరం శాసన సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ ప్రసంగిస్తూ [illegible] కాంగ్రెసు [illegible] ఇందిరా గాంధీ [illegible] రాష్ట్ర [illegible] కమ్యూనిస్టు [illegible] దేశ సమగ్రత కోసం [illegible]

ప్రజాస్వామిక కార్యక్రమం ఏ పార్టీకి చెందినదికాదు ఇది జాతి ప్రణాళిక దీని ఫలితాలను ప్రజలంతా కృషి చేయాలి కాని ఆ కార్యక్రమానికి తూట్లు పొడిచేందుకై కాంగ్రెస్ - కమ్యూనిస్టు సఖ్యాన్ని భగ్నం చేయాలని కాంగ్రెసులో ఉన్న భూస్వాములు కొందరు కుట్రలు పన్నుతున్నారు అని హెచ్చరించారు.

శాసనసభ్యులు శ్రీ సాలె వెంకట్రావు, పట్టణ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ మడక అప్పలస్వామి, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పూడి అప్పలస్వామి, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొమ్మా రామచంద్రరావు, కళాకారుడు శ్రీ కోరాడ నరసింహారావు ప్రసంగించారు.

భూస్వామి వితరణ

కొప్పూరు తాలూకా పీమోట భూస్వామి తాడిజగ్గారావు తన వద్దనున్న 470 ఎకరాల్లో 400 ఎకరాల మిగులు భూమిని ప్రభుత్వపరం చేయాలని నిశ్చయించినందుకు ఆయనను విద్యామంత్రి తన ప్రసంగంలో అభినందించారు.

సభకు ముందు ప్రభుత్వ ప్రగతిని తెలిపే ఫోటో ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు.

నెల్లూరులో రాష్ట్ర హిందీ సభలు

ఈనెల 13, 14 తేదీల్లో

హైదరాబాదు డిసెంబరు 11

దక్షిణభారత హిందీప్రచార సభ ఆధ్వర్యాన ఈనెల 13, 14 తేదీలలో రాష్ట్ర హిందీ ప్రచార సభలు నెల్లూరుపట్టణంలో ప్రారంభం కానున్నాయి.

మహాసభలకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహిస్తారు. 500 మంది హిందీపండితులు మహాసభలకు హాజరవుతారని ప్రచారసభ కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ నేడిక్కడ ప్రకటించారు.

గిరిజన సంస్థలకు రు. 1 కోటి సబ్సిడీ

భద్రాచలం డిసెంబరు 10

అత్యవసర వస్తువులను, యితర అటవీక ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకుగాను వివిధ గిరిజన సహకార సంస్థల బ్రాంచిలకు సబ్సిడీగా కోటి రూపాయల మొత్తాన్ని యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. సూర్యనారాయణ తెలిపారు.

ఖమ్మంజిల్లాలోని వెంకటాపురంలో కార్పొరేషన్ [illegible] ఆయన నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ప్రత్యేకంగా గిరిజనులు వినియోగించుకోడానికి వీలుగా ఒక పొగాకు షెడ్‌కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

రెండేళ్ళలో 237 బస్సురూట్ల జాతీయం

ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. చే

హైదరాబాద్, డిసెంబరు 10

గత రెండు సంవత్సరాలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 1.46 లక్షల కిలోమీటర్ల దూరంగల 237 మార్గాలను స్వాధీనం చేసుకున్నదని 1978-79 సంవత్సరం లోపుగా మొత్తం రూట్లను జాతీయం చేయటం జరుగుతుందని ఆర్. టి. సి. అధ్యక్షులు శ్రీ పి. నరసింహరావు నేడిక్కడ చెప్పారు.

ఇందువల్ల రు. 102 కోట్ల పెట్టుబడితో సంవత్సరానికి వెయ్యి కొత్త బస్సులను ప్రవేశపెట్టవలసి వచ్చిందన్నారు.

ఆర్. టి. సి. కి ప్రస్తుతం 4245 బస్సులున్నాయి. దేశంలో అతి పెద్ద సంస్థగా రూపొందింది. ప్రతిరోజూ 9.68 లక్షల కిలోమీటర్ల దూరంలో బస్సులను నడిపి 1.18 లక్షల మంది ప్రయాణీకులను తీసుకువెళుతూ రోజుకు రు. 5.55 కోట్ల ఆదాయం వస్తున్నదని ఆయన చెప్పారు.

1974-75 లో ఆర్. టి. సి. కి [illegible] కోట్ల లాభాలు వచ్చాయని తెలిపారు.

చెరకు కనీస ధర పెంపు

ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ డిసెంబరు 1

ఒక్క టన్ను చెరకు కనీస ధరను రు. 125 కు పెంచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్షులు శ్రీ యం. [illegible] ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

చెరకు కంట్రోలు సవరణ ఉత్తర్వు 75ను ఉపసంహరించవలసిందిగాను ఇతర రాష్ట్రాలలో మాదిరిగా లెవీ చక్కెర ధరను పెంచవలసిందిగాను ఆయన కోరారు.

జాతీయ అంతర్జాతీయ మార్కెట్లో చక్కెరకు మంచి డిమాండ్ వున్న దృష్ట్యా చెరకు ఉత్పత్తిదారుల, కార్మికుల, వినియోగదారుల ప్రయోజనాల రక్షణకు చక్కెర పరిశ్రమను జాతీయం చేయవలసిందిగా ఆయన కోరారు.

ప్రతి కల్తీ నేరానికి ప్రత్యేక శిక్ష

సుప్రీం కోర్టు రూలింగ్

న్యూఢిల్లీ డిసెంబరు 10

వర్తకులు అమ్మే ప్రతి నమూనా ఆహారపదార్థం ప్రత్యేక అమ్మకం క్రిందికి వస్తుందని, ఆ విధంగా జరిపే ప్రతి నమూనా అమ్మకం ఆహార కల్తీ నిరోధక చట్టం క్రింద ఒక్కొక్క ప్రత్యేక నేరంగా పరిగణింపబడుతుందని సుప్రీం కోర్టు నేడు రూలింగ్ యిచ్చింది.

అటువంటి పరిస్థితుల్లో వ్యాపారస్తుడు జరిపిన అన్ని నమూనా అమ్మకాలకు ఒకే నేరంగా కాక ఎన్ని నమూనాలు అమ్మితే లేక నిలవచేస్తే వాటిని కల్తీ చేసినట్లు అన్ని నేరాలుగా పరిగణించి విచారణ జరపడం జరుగుతుందని కోర్టు రూలింగు యిచ్చింది. ప్రతి ఒక్క నమూనా అమ్మకం ప్రత్యేక అమ్మకంగాను చట్టంలోని సెక్షను 7 ను అన్నిసార్లు ఉల్లంఘించినట్లుగా పరిగణించి, ఆ చట్టంలోని 16 వ సెక్షను క్రింద శిక్షార్హమైన ప్రత్యేక నేరాలుగా పరిగణింపబడతాయనీ తెలిపారు.

ఓం ప్రకాశ్ అనే పాల వర్తకుడు తాను అమ్మిన పాలలో కల్తీ చేసినందుకు, మెజిస్ట్రేటు 6 నెలల కఠినశిక్ష రు. 1000లు జరిమానా విధింపగా ఆ వర్తకుడు హైకోర్టుకు, తర్వాత సుప్రీంకోర్టుకు అప్పీలు చేశాడు.

సుప్రీంకోర్టు అతని అప్పీలును కొట్టివేస్తూ పై తీర్పు యిచ్చింది.

సిండికేట్, జనసంఘ్ అభ్యర్థుల ఎన్నిక

అహమ్మదాబాద్, డిసెంబరు 11

బరోడా, సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లుగా సిండికేటు అభ్యర్థులు, డిప్యూటీ మేయర్లుగా జనసంఘ్ అభ్యర్థులు ఎన్నికయ్యారు.

బరోడాలో శ్రీ రమణ్‌భాయ్ ఎమ్. పటేల్ (సిం) మేయరుగా, శ్రీ ప్రతాప్‌రావు మతందాస్ డిప్యూటీ మేయరుగాను సూరత్‌లో డాక్టర్ నవీన్‌చంద్ర భారతీ మేయరుగాను, డాక్టర్ కె. కె. దేశాయ్ డిప్యూటీ మేయరుగాను ఎన్నికయ్యారు.

గుర్రపు పందేలపై స్టే కొనసాగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 11

గుర్రపు పందేలను నిషేధిస్తూ తమిళనాడు ప్రభుత్వం చేసిన శాసనంపై స్టేను రద్దుచేసేందుకు సుప్రీం కోర్టు నేడు తిరస్కరించింది.

తమిళనాడు ప్రభుత్వం తరపు వాదనలు విన్న తరువాత గత 100 సంవత్సరాలుగా ప్రజల నైతిక విలువలు దెబ్బతిననట్లయితే మరికొంతకాలం పందేలను కొనసాగించినంత మాత్రాన పెద్దనష్టమేమీ జరగదని న్యాయమూర్తులు అన్నారు.

తమిళనాడు ప్రభుత్వం వాదనలను కూడ కోర్టు వింటుందని, ఇంతలోనే స్టేను ఎత్తివేయవలసిన లేక సవరించవలసిన అవసరం లేదని న్యాయమూర్తులన్నారు.

ఒరిస్సాలో మిగులు భూముల పంపిణీ

రాష్ట్ర రెవిన్యూ మంత్రి వివరణ

భువనేశ్వర్, డిసెంబరు 10

వచ్చే ఖరీఫ్ సీజన్‌లోగా ఒరిస్సాలో 30 వేల ఎకరాల మిగులు భూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని ఒరిస్సా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

పంపిణీకి గురైన 6 జిల్లాల కలెక్టర్లతో గత సోమవారం తాను జరిపిన చర్చలలో రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ [illegible] పాణిగ్రాహి, తమ జిల్లాలలో రెవిన్యూ యంత్రాంగాన్ని పటిష్టం చేసి భూహీనపరుల ప్రయోజనాలను పరిరక్షించవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని దృష్టిలో వుంచుకొని భూసంస్కరణ చట్టాన్ని, గ్రామీణ గృహ నిర్మాణ పథకాల, వడ్డీ వ్యాపార చట్టాలు అమలు జరపవలసిందిగాను భూమి శిస్తులను, ఇరిగేషన్ సెస్సును వసూలు చేయవలసిందిగానూ శ్రీ పాణిగ్రాహి జిల్లా కలెక్టర్లను కోరారు.

రోడ్డు కాంగ్రెసు కార్మిక సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 10

ఇండియన్ రోడ్డు కాంగ్రెసు 36 వ వార్షిక సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు జనవరి 4 న ప్రారంభిస్తారు.

వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంజనీర్లు, నిపుణులు సమావేశంలో పాల్గొంటారు. అనేక సాంకేతిక అంశాలపై పత్రాలు సమర్పిస్తారు. జనవరి 9 వరకు కొనసాగే యీ సమావేశంలో 800 మంది ప్రతినిధులు పాల్గొంటారు. (వి. ప.)

బైసన్‌ఫాజీ మేళా ప్రారంభం

హైదరాబాదు, డిసెంబరు 11

1971 భారత్-పాక్ యుద్ధంలో పశ్చిమ రంగంలో అశేష శౌర్య పరాక్రమాలు ప్రదర్శించి భారత్‌కు ఘనవిజయం సాధించి పెట్టిన బైసన్ డివిజన్ సైనికుల కుటుంబాల సంక్షేమార్థం బైసన్ ఫౌజీమేళా అన్న ప్రదర్శనను మేజర్ జనరల్ శ్రీ భాట్యా నేడు ప్రారంభోత్సవం జరిపారు.

సికింద్రాబాదు పెరేడ్ గ్రౌండ్స్‌లో అత్యంత ఆకర్షణీయమైన 100 స్టాల్స్‌తో సహా పిల్లలకోసం చిన్న రైలువంటి ఇతర ఆకర్షణలతోవున్న ఈ ప్రదర్శన నాలుగు రోజులపాటు కొనసాగుతుంది. 1971 పశ్చిమ రంగంలో బైసన్ డివిజన్ పోరాటం వార్షికోత్సవాలలో భాగంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

గత సంవత్సరం ఆదే విధంగా ఏర్పాటు చేసిన 'మేళా' ద్వారా లక్ష రూపాయలు వసూలు చేయగలిగారు.

ఈ నిధి బైసన్ డివిజన్‌లో యుద్ధంలో మరణించిన వీర సైనికుల కుటుంబాల సంక్షేమానికి వినియోగిస్తారు.

అనాటి యుద్ధంలో బసంతర్, కరోలి రంగాల్లో బైసన్ డివిజన్ పోరాడిన విశేషాలను ప్రదర్శించడం ఈ ఉత్సవాలలో ఒక ప్రత్యేకత, ఆ యుద్ధంలో ఈ డివిజన్ విస్తృతమైన శత్రు భూభాగాన్ని వశపర్చుకుంది. అది ఈ నాటికి యే నాటికి మన సైనికుల సాహస పరాక్రమాలకు చిహ్నంగా నిలుస్తుంది.

ఈ డివిజన్ రెండు పరమవీర చక్రాలు ఒక పరమ విశిష్ట సేవా మెడల్, 9 మహావీరచక్ర, 27 వీరచక్ర మూడు అతి విశిష్ట సేవామెడల్స్, 9 విశిష్ట సేవా మెడల్స్, 52 సేవామెడల్స్, 98 ప్రశంసా గౌరవాలను సాధించుకున్నది.

బైసన్‌ఫౌజీ మేళా జనరల్ యం. ఆర్. యసి. భాట్యా పెరేడ్ గ్రౌండ్స్‌లో ప్రారంభోత్సవం చేస్తారు.

యుద్ధంలో భర్తలను కోల్పోయిన మహిళలకు సహాయం చేసే నిమిత్తమైన నిధి సేకరణకు ఈ "మేళా" ఉద్దేశింపబడింది.

నమూనా యుద్ధాన్ని గోల్కొండలో బసంతర్ స్టేడియంలో ఈ నెల 16 వ తేదీ ఈ డివిజన్ ప్రదర్శిస్తుంది. దీనికి గవర్నరు ఓబులరెడ్డి ప్రధాన అతిథిగా విచ్చేస్తారు. సంస్మరణ దినం పెరేడ్ 17 వ తేదీ బొలారంలో మైత్రి స్టేడియంలో జరుగుతుంది. మేజర్ జనరల్ భాట్యా సైనిక వందనం స్వీకరిస్తారు. (వి. వి.)

వ్యాగన్ల లోడింగ్‌లో రికార్డు స్థాపన

హైదరాబాద్, డిసెంబరు 10

దక్షిణమధ్య రైల్వే నెలలో రోజూ 1715 వ్యాగన్లను లోడ్ చేసి లోడింగ్‌లో ఇదివరకటి రికార్డులన్నింటిని అధిగమించింది. సెప్టెంబర్‌లో రోజుకు 1666 వ్యాగన్లను లోడ్ చేసి వారు అప్పటికి రికార్డు సృష్టించారు.

సింగరేణి బొగ్గుగనులనుండి నవంబరు 29న ఒక దినంలో రోజుకు 813 చొప్పున లోడ్ చేసి బొగ్గు లోడింగ్‌లో పూర్వపు అన్ని రికార్డులను అధిగమించారు.

గత నెలలో మొత్తం 23,577 బొగ్గు వ్యాగన్లను నింపారు. సిమెంట్ కూడా రోజుకు 226 వ్యాగన్ల చొప్పున నింపి రికార్డు స్థాపించారు.

హెచ్చు ఆదాయం లభించే రవాణా లోడింగ్‌లో కూడా రోజుకు 3873 వ్యాగన్లను నింపి గత సంవత్సరం నవంబర్‌లో సాధించిన 3296 వ్యాగన్ల రికార్డును అధిగమించారు.

వ్యాగన్ల సరఫరాలో యిప్పుడు యిబ్బంది లేదని అవసరమైనన్ని వ్యాగన్లను సులభంగా సరఫరా చేయగలుగుతున్నామని దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం తెలిపింది. (వి. వి.)

కులమత భేదాలను విస్మరించాలి

బాలలకు రాష్ట్ర గవర్నర్ ఉద్బోధ

ఏలూరు డిసెంబరు 10

బాలలు కుల మత విభేదాలు మరిచి భారతీయులుగా మెలగాలని గవర్నరు శ్రీ ఓబుల రెడ్డి ఇక్కడ అన్నారు.

పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో బాలల సభనుద్దేశించి ఆయన ప్రసంగించారు.

గాంధీ, నెహ్రూల కన్నకలలను బాలలు నిజం చేయాలి దేశ సంక్షేమానికి కృషి సల్పుతామని చేసిన ప్రతినను నిలబెట్టుకోవాలన్నారు.

ఆయన పావురాళ్ళను ఎగరేసి, పిల్లల వందనం స్వీకరించారు. బిడ్డల ప్రతిభను నిర్మాణాత్మక కార్యకలాపాలకు మళ్ళించాలని కలెక్టరు శ్రీ కుమారస్వామిరెడ్డి వందన సమర్పణలో తెలిపారు. విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, జిల్లాపరిషత్ చైర్మన్ ఇతర అధికార్లు సభకు హాజరయ్యారు.

పశువుల పంపకం

పెదపాడు పంచాయతీ సమితి ఏరియాలోని వారికి 25 పాడి పశువులు, 7 జతల ఎడ్లు, 5 మేకలు, 5 కుట్టు యంత్రాలను గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి నిన్న ఇక్కడ పంచారు.

24 గ్రామ పంచాయతీలకు పెదపాడు పంచాయతీ సమితికి గాంధీవనం ఉత్పత్తి పథకం మేరకు వచ్చిన రు. 37,950 డివిడెండ్లను కూడా పంచారు.

పెదపాడు సమితి ఏరియాకు వివిధ సంఘాలు బ్యాంకులు రు. 1,46,000 కేటాయించాయి.

పై పథకం ప్రయోజనాలను కలెక్టర్ శ్రీ కుమారస్వామిరెడ్డి గవర్నర్‌కు వివరించారు. ఈ సభలో పెదపాడు సమితి అధ్యక్షులు శ్రీ సిహెచ్ కనకయ్య, బి. డి. ఓ. శ్రీ సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

రు. 40 లక్షల గుప్త ధనం స్వాధీనం: కంపెని సేల్స్‌మేనేజర్ ఇంటినుండి

బొంబాయి డిసెంబరు 10

బొంబాయిలోని ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ సేల్స్ మేనేజరు ఇంటిపై ఆదాయపుపన్ను అధికారులు దాడిచేసి రు. 40 లక్షల గుప్తధనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఆదాయపుపన్ను అధికారులు సేల్స్‌మేనేజరు ఇంటినుండి రు. 17 లక్షల విలువగల కరెన్సీ నోట్లు, రు. 16 లక్షల విలువగల 10 కిలోల బంగారు గడ్డలు, రు. 3 లక్షల విలువగల నగలు, రు. 3 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

మేనేజరు బ్యాంకు డిపాజిట్ లక్ష రూపాయలు వుంది. ఫిక్సెడ్ డిపాజిట్‌లో రు. 85 వేలు వుంది. ఈయన ఇంతవరకు ఏ పన్ను కూడా ఆదాయం పన్ను చెల్లించలేదు.

ఆదాయపుపన్ను కమిషనరు శ్రీ బి. వి. శుక్లా, విభాగపు డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. ఆర్. వైద్యా నాయకత్వాన ఇంకా సోదా కొనసాగుతూంది.

ఎ. ఐ. సి. సి. కి తీర్మానాలు సిద్ధం

న్యూఢిల్లీ డిసెంబరు 10

ఈ డిసెంబర్‌లో ఎ. ఐ. సి. సి. సమావేశం ముందుంచే అంతర్జాతీయ, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల తీర్మానాలపై కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ చర్చించింది.

నేటి చర్చలను దృష్టిలో ఉంచుకొని ముసాయిదా తీర్మానాలకు కాంగ్రెసు అధ్యక్షుడు తుది రూపమిస్తారని ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎ. నరసింహారావు చెప్పారు. ముసాయిదాలకు తుదిరూపమిచ్చేందుకు మరో సమావేశం అవసరమని అన్నారు.

బారువా అధ్యక్షతన జరిగిన నేటి సమావేశానికి ప్రధాని శ్రీమతి గాంధీ హాజరై సమావేశం ముగిసేవరకు ఉన్నారు. ఎ. ఐ. సి. సి. సమావేశం ముందుగా 28 వ తేదీన చండీఘర్‌లో కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

నేటి సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా పంజాబ్ ముఖ్యమంత్రి జైల్‌సింగ్, పంజాబ్ పి.సి.సి. అధ్యక్షుడు నిరంజన్‌సింగ్ తాలిబ్ నూతనంగా నియమింపబడిన పోర్టుఫోలియో లేని కేంద్ర మంత్రి హాజరయ్యారు.

అంతకు ముందు శ్రీమతి గాంధీ శ్రీ ధావన్ అధికారులతో కూడిన ఉపసంఘం తీర్మానాలను రూపొందించింది.

భారత్-రుమేనియా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 10

భారత - రుమేనియాల మధ్య ఐదేళ్ల వాణిజ్య ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

దీనిమేరకు 1976 లో ఇరువైపులా రు. 124 కోట్ల వాణిజ్యం జరుగుతుంది. రుమేనియా విదేశ వాణిజ్య మంత్రి నికొలె, భారత వాణిజ్య మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఇంతకాలం వార్షిక ప్రాతిపదికపై ఉన్న రెండు దేశాల వాణిజ్యాన్ని దీర్ఘకాలిక ప్రాతిపదికగా చేయాలని నిర్ణయించారు. జనవరి 1 నుండి ఈ ఒప్పందం అమలులోకి వస్తుంది.

మంగళగిరి చర్చివద్ద స్త్రీ మానభంగం

మంగళగిరి, డిసెంబరు 10

మంగళగిరి చర్చివద్ద గత అర్ధరాత్రి కొందరు దుండగులు ఒక మహిళను చెరిచారు.

కృష్ణాజిల్లా నున్న వాస్తవ్యులైన ఒక వ్యక్తి, మరొక మహిళ ఇక్కడి సత్రంలో విడిదిచేస్తుండగా కొందరు వ్యక్తులు వచ్చి పోలీసు స్టేషన్‌కు మిమ్మల్ని పిలుస్తున్నారని చెప్పి చర్చివద్దకు తీసుకువెళ్ళారు. అక్కడ ఆ వ్యక్తి పెడరెక్కలు విరిచి కట్టి రు. 70 రొక్కం, [illegible] బలవంతంగా గుంజుకున్నారు. ఆమె నోటిలో గుడ్డలు కుక్కి చెరిచారు.

మర్నాడు ఈ విషయం పోలీసులకు తెలుపగా కేసు నమోదు చేశారు.

భీమండి ఇరిగేషన్ పథకం ప్రారంభం

హైదరాబాదు డిసెంబరు 10

23 లక్షల రూపాయల ఖర్చుతో 2500 ఎకరాల ఆయకట్టుకు రెండు పంటలకు నీరు సరఫరాచేసే మహబూబ్‌నగర్ జిల్లా ముక్తాల తాలూకా భీమండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ అహ్మది హుస్సేన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

దానివల్ల గుర్జాల్, తాడి, కుసుమర్తి, జనాపురం, కల్లకుంట గ్రామాలకు నీరు లభిస్తుంది. (వి. వి.)

రహస్య డాక్యుమెంట్ల అప్పగింతకు అమెరికా అధ్యక్షుని ఒప్పుకోలు

వాషింగ్‌టన్, డిసెంబరు 10

విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్‌పై అభిశంసన తీర్మానాన్ని నివారించే యత్నంలో భాగంగా రహస్య కార్యకలాపాలకు సంబంధించిన డాక్యుమెంట్లను ప్రతినిధుల సభ విచారణ కమిటీకి చూపించేందుకు అధ్యక్షులు అంగీకరించారు.

డాక్యుమెంట్లను చూసేందుకు ఐదుగురు సభ్యుల బృందాన్ని పంపించడం జరుగుతుందని విచారణ కమిటీ అధ్యక్షుడు ఓటిస్ [illegible] తెలిపారు. ఈ డాక్యుమెంట్లను చూసిన తర్వాత సమన్లు అంగీకరించనందుకు కిసింజర్‌పై అభిశంసన కొనసాగించే విషయాన్ని నిర్ణయించటం జరుగుతుందన్నారు.

యుద్ధసంధి పొడిగింపు

బీరూట్, డిసెంబర్ 10

సోవియట్ ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య 1931 లో జరిగిన నిర్యుద్ధ సంధి మరో ఐదు సంవత్సరాలపాటు పొడిగించబడింది.

దీనికి సంబంధించిన ఒప్పందంపై ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ దావూద్ సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీలు నేడిక్కడ సంతకాలు చేశారు. వారి రెండు రోజుల చర్చలు ముగిశాయని టాస్ తెలిపింది.

ఆంధ్ర, ఒరిస్సాలలోని బాక్సైట్ నిధుల పరిశోధన పథకం

విశాఖపట్నం డిసెంబరు 11

ఆంధ్రప్రదేశ్ - ఒరిస్సా తూర్పుకోస్తా పొడవునా విస్తరించివున్న బాక్సైట్ నిధుల సమగ్ర పరిశోధనకు, అక్కడ అల్యూమినియం ఫ్యాక్టరీ స్థాపనకు భారత భూగర్భ పరిశోధన సంస్థ రు. 3 కోట్ల పెట్టుబడితో ఒక ప్రతిపాదనను కేంద్రానికి సమర్పించింది. అల్యూమినియం ఎగుమతి అవకాశాలను కూడా ఆ ప్రతిపాదనలో వివరించింది.

భూగర్భ పరిశోధన సంస్థ, ఖనిజ పరిశోధన కార్పొరేషన్ సంయుక్తంగా సమగ్ర పరిశోధన కార్యక్రమాన్ని చేపడితే, ఆ కార్యక్రమం 18 నుండి 24 మాసాలలో పూర్తి అవుతుందని జి. యస్. ఐ. డైరెక్టర్ జనరల్ శ్రీ వి. కె. యస్. వర్మన్ తెలియజేశారు.

తూర్పుకోస్తా పొడవునా 50 వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో 45 కోట్ల అల్యూమినియం, 3 కోట్ల సిలికాన్, 50 కోట్ల టన్నుల బాక్సైటు నిధులు లభ్యమౌతాయని యింతవరకు జరిపిన సర్వేలో వెల్లడైనట్లు చెప్పారు.

గాలికొండ - రక్తకొండ - చిత్తంగొండి, పొత్తంగి ప్రాంతంలో 101 కోట్ల టన్నుల బాక్సైటు నిలవలు వున్నందున, దానికి సంబంధించిన పూర్తి సమాచారం సేకరణకు వివరమైన పరిశోధన జరపాలని ఆయన ప్రతిపాదించారు. అందుకు సంబంధించిన పరిశోధన కొంతవరకు జి.యస్.ఐ. నిర్వహించినట్లు తెలిపారు.

అయితే పెట్టుబడి పెట్టే విషయమై నిర్ణయం చేయడానికి ముందు, సమగ్రమైన ప్రాజెక్టు నివేదిక తయారు చెయ్యాలని ఆయన తెలిపారు.

సమగ్ర పరిశీలన జరిపితే, బాక్సైటు నిధులతోబాటు యితర ఖనిజాలుకూడా బయటపడతాయనీ, అప్పుడు అల్యూమినియం ఫ్యాక్టరీ నెలకొల్పవచ్చుననీ, అదే సమయంలో అల్యూమినియం ఎగుమతి చెయ్యవచ్చునని ఆయన తెలిపారు.

అరకు - పొత్తంగి ప్రాంతంలో ఖనిజ పరిశోధన కార్పొరేషన్ పరిశోధన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవస్తోందని, అక్కడి [illegible] 25 లక్షలన్నుల ఖనిజం లభించగలదని భావిస్తున్నట్లు, వాణిజ్య ప్రాతిపదికపై ఖనిజాల త్రవ్వకానికి అవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు.

సమగ్రమైన పరిశోధన కార్యక్రమాన్ని రూపొందిస్తే ఖనిజ పరిశోధన కార్పొరేషన్ ఆ కార్యక్రమాన్ని చేపడుతుందనీ జి. ఎస్. ఐ. ప్రాంతీయ కార్యకలాపాలను నిర్వహిస్తుందనీ ఎం. ఇ. సి. నిపుణులతో కలిసి ఆంధ్ర - ఒరిస్సా తీరంలో వున్న బాక్సైటు నిధులను పరిశీలించవచ్చిన వర్మన్ తెలియజేశారు.

ఆంధ్ర - ఒరిస్సా బాక్సైటు నిధుల పరిశోధనలకు రు. 100 కోట్లు పెట్టుబడి పెట్టవలసి వుంటుందని ప్రాథమిక సూచనలు చెయ్యడం జరిగిందని చెప్పారు. ఇకనుండి [illegible] వరకు బాక్సైటు ఖనిజం ఎగుమతి చెయ్యడానికి అవకాశం వుంటుందని తెలిపారు.

మాస్టర్ ప్రింటర్స్ మహాసభలు

విజయవాడలో డిసెంబర్ 21,22 తేదీలలో

విజయవాడ, నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ మాస్టర్ ప్రింటర్స్ మహాసభలు విజయవాడలో డిసెంబరు 21, 22 తేదీలలో జరగనున్నాయి.

ఆంధ్రప్రదేశ్ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. నాగేశ్వరరావు నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మహాసభ నిర్వహణ వివరాలు, మాస్టర్ ప్రింటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేశారు.

"రాష్ట్రప్రభుత్వ శాఖల ముద్రణా పనులు జంటనగరాలలోని ప్రెస్‌లకు - దాదాపు 95 శాతం వివిధ కారణాలవలన లభిస్తున్నాయి. జంటనగరాలు మినహా తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలోని యితర పెద్ద, చిన్న ప్రెస్సులు దీనివలన అభివృద్ధికావటం లేదు. పైగా క్రమేణా దెబ్బతింటున్నాయి. జాతీయ బ్యాంకులు కూడా చిన్నచిన్న వాటి నుండి దాదాపు అన్నింటిని యితర రాష్ట్రాలలోగల హెడ్ ఆఫీసులలో ప్రింట్ చేయిస్తున్నాయి. ప్రభుత్వ యాజమాన్యాన గల బొగ్గు గనులు ప్రభుత్వరంగ సంస్థలు కూడా యీ ప్రెస్‌లను నిర్లక్ష్యం చేస్తున్నాయి" అని ఈ సమస్యలలో కొన్నింటిని అధ్యక్షులు తెలిపారు.

లైసెన్సులు పొందటంలో, విద్యుత్ రేట్లలో కూడా ప్రెస్‌లు పెక్కు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రెస్‌లకు నిపుణతగల కార్మికులు లభించేలా ప్రభుత్వం ఐ. టి. ఐ. లలో శిక్షణ ఏర్పాట్లు చేయాలని కోరారు.

తమ అసోసియేషన్‌లో 400 మంది సభ్యులున్నట్లు శ్రీ వి. సత్యనారాయణ రాజు తెలియజేశారు.

ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షులు శ్రీ యం. సుబ్బారావు అధ్యక్షులు శ్రీ ఎస్. హనుమంతరావు ప్రముఖ ప్రింటర్స్ కూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

మహాసభలలో రాష్ట్ర మంత్రులు శ్రీ [illegible] వెంకట్రావు, శ్రీ యం. వి. కృష్ణారావు, శ్రీ ఆసిఫ్‌పాషాలు పాల్గొంటారు.

క్రీడారంగం

శ్రీలంకజట్టుపై దక్షిణ మండలంజట్టు విజయం

చంద్రశేఖర్‌చే 37 పరుగులకు 7 వికెట్లు

మద్రాసు, డిసెంబరు 10

శ్రీలంక, దక్షిణ మండలం జట్ల మధ్య ఇక్కడ జరిగిన మూడురోజుల క్రికెట్ పోటీలో ఒక రోజు వుండగానే రెండవరోజు నేడు దక్షిణ మండలం జట్టు శ్రీలంక జట్టుపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

అత్యంత ఉత్కంఠతతో, ఆసక్తికరమైన అనేక మలుపులతో సాగిన నేటి ఆటలో మొత్తం 24 వికెట్లు పడిపోయాయి. నిన్న ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 87 పరుగులు చేసిన దక్షిణమండలం జట్టు 175 పరుగులకు 9 వికెట్లను కోల్పోయింది. అయితే చివరిలో బ్యాటింగ్ చేసిన ప్రసన్న చంద్రశేఖర్‌లు అద్భుతంగా ఆడి స్కోరును 207 పరుగులకు తీసుకువెళ్ళారు. తరువాత చంద్రశేఖర్ అవుటయ్యారు. ప్రసన్న 24 పరుగులు చేసి అజేయంగా వున్నాడు. ప్రసన్నకు నాలుగు ఫోర్లు లభించాయి.

తరువాత శ్రీలంక జట్టు తన రెండవ ఇన్నింగ్‌లో 98 పరుగులకే అంతా అవుటయ్యారు. స్పిన్నర్ చంద్రశేఖర్ టీ విరామం అనంతరం 22 ఓవర్లలో నాలుగు వికెట్లు తీసుకున్నాడు.

ఒక్క 9 వ ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసుకున్నాడు. చంద్రశేఖర్ మొత్తం 9.5 ఓవర్లలో 37 పరుగులు యిచ్చి 7 వికెట్లు తీసుకున్నాడు.

విజయం సాధించటానికి దక్షిణమండలం జట్టు కేవలం 66 పరుగులు మాత్రమే చేయవలసివుంది. ఈ రోజు 60 నిమిషాలతోపాటు మరో రోజుకూడా వుంది. దక్షిణమండలం బ్యాట్స్‌మెన్ విశ్వాసంతో బ్యాటింగ్ ప్రారంభించారు. అయితే ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రమేష్ అవుటు కావటంతో పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. ఆ తరువాత త్వరత్వరగా నాలుగు వికెట్లు పడిపోయాయి.

తరువాత బ్రిజేష్‌పటేల్, అబిదాలీలు బాగా ఆడి విజయాన్ని సాధించారు. చివరిరెండు ఓవర్లలో బ్రిజేష్‌పటేల్ ఒక ఫోరు ఒక సిక్సర్ కొట్టగా అబిదాలి ఒక ఫోర్ కొట్టి విజయాన్ని సాధించారు.

భారతజట్టు మేనేజరుగా శ్రీ ఉమ్రిగర్

న్యూజిలాండ్, వెస్టిండీస్‌లు పర్యటించనున్న భారత క్రికెట్ జట్టు మేనేజరుగా ప్రముఖ క్రికెట్ ఆటగాడు శ్రీ పి. ఆర్. ఉమ్రిగర్‌ను క్రికెట్ కంట్రోలుబోర్డు నేడు ఏకగ్రీవంగా ఎంపిక చేసింది.

జాతీయ ఫుట్‌బాల్ పోటీలు

కోళికోడ్, డిసెంబరు 10

నేడిక్కడ ప్రారంభమైన జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో గోవా జట్టు రాజస్థాన్ జట్టును 7-1 స్కోరుతో ఓడించింది.

అంతకుముందు పోటీలను కేరళ గవర్నరు శ్రీ ఎన్. ఎన్. వాంచూ ప్రారంభించారు. 30 వేలమంది ప్రజలు పోటీలను చూడటానికి వచ్చారు.

గుంటూరు తాలూకా స్థాయి చెడుగుడు పోటీలు

గుంటూరు, డిసెంబరు 9

గుంటూరు తాలూకా పెదకాకాని యువజన సమాఖ్య ఆధ్వర్యాన పార్టీ స్వర్ణోత్సవాల గౌరవ సూచకంగా తాలూకా స్థాయిలో ఈ నెల 23 నుండి 25 వ తేదీవరకు చెడుగుడు పోటీలు నిర్వహింపబడతాయి.

ఈ పోటీలలో పాల్గొనదలచినవారు ఈ నెల 19 వ తేదీ లోపుగా తమ టీమ్సును పంపాలి.

ఒక్కొక్క టీముకు ఫీజు రు. 6 లు. మిగతా వివరాలకు శ్రీ ఎ. నాగయ్య, హోటల్ టూరిస్టు, పెదకాకాని (పోస్టు) గుంటూరుజిల్లా.

కాకినాడలో చెస్ పోటీలు

ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ విజయవాడశాఖ తరపున తూర్పు గోదావరిజిల్లా చెస్ అసోసియేషన్ కాకినాడశాఖ ఆధ్వర్యాన కాకినాడ నెహ్రూ యువక కేంద్రం సౌజన్యంతో కాకినాడలోని టౌన్ హాలులో జనవరి 10 వ తేదీనుండి చదరంగం ఛాంపియన్ షిప్ పోటీలు 1976 జనవరి 10 వ తేదీనుండి 16 వ తేదీవరకు జరుగుతాయి. ఇంటర్నేషనల్ స్విస్ పద్ధతిలో ఈ పోటీలు జరుగుతాయి. ప్రవేశ రుసుము కాకినాడ వాస్తవ్యులకు రు. 10 లు, బయట నుండి వచ్చేవారికి రు. 25 లు పోటీలలో పాల్గొనదలచినవారు నెహ్రూ యువక కేంద్రం కాకినాడకు జనవరి 9 లోగా ప్రవేశ రుసుము పంపాలి.

సూడాన్ ఆర్థికాభివృద్ధికి పెద్దఎత్తున భారత్ సాయం

ఖార్టూమ్ డిసెంబరు 10

భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్, సూడాన్ అధ్యక్షుడు నుమేరి మధ్య జరిగిన చర్చల ఫలితంగా సూడాన్ ఆర్థికాభివృద్ధిలో భారతదేశం పెద్దఎత్తున సహకరించేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి.

భారతదేశంతో స్నేహ సంబంధాలను ఏర్పాటుచేసుకోవాలని తమ దేశ ఆర్థికాభివృద్ధికి భారత్ సహకారాన్ని పొందాలని ఆశిస్తున్నట్లు నుమేరి చర్చల సందర్భంగా తెలియజేశారు.

రానున్న ఐదు సంవత్సరాలలో సూడాన్ తన వ్యవసాయం, వ్యవసాయం ప్రాతిపదిక పరిశ్రమల అభివృద్ధికి రు. 2,620 కోట్లు పెట్టుబడి పెట్టడానికి అరబ్ దేశాలు అంగీకరించాయి. [illegible] విధానాలవల్ల అమెరికా [illegible] తమకు ఆహార ధాన్యాలను సరఫరా చేయలేకపోయినట్లైతే ఆ పరిస్థితులను ఎదుర్కొనేందుకు పై విధంగా చేయాలని అరబ్ దేశాలు నిర్ణయించాయి.

అరబ్ దేశాల ఆర్థిక సహాయంతో అమలు జరిపే ప్రాజెక్టులకు భారత్‌నుండి సాంకేతిక సహాయం పొందాలని నుమేరి ఆశిస్తున్నారు.

సూడాన్ వ్యవసాయ పరిస్థితులు ఇండియాతో పోలి వున్నందున ఆయన ప్రత్యేకంగా భారత్ [illegible] తెలుస్తున్నది ఈ ప్రాజెక్టులో పాల్గొనాలని పశ్చిమదేశాలు, చైనా ప్రయత్నాలు చేస్తున్నాయి అయితే ఈ విషయంలో తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశం అందించగలదని భావిస్తున్నారు.

వివిధ సమస్యలపై రెండు దేశాల ప్రతినిధి వర్గాలమధ్య ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

భారత్‌కు కెనడా గోధుమలు

ఒట్టావా డిసెంబరు 10

అంతర్జాతీయ ఆహార సహాయ కార్యక్రమం క్రింద కెనడా భారత్ దేశానికి రు. 37.8 కోట్ల విలువగల గోధుమలను సరఫరా చేయనున్నది.

భారతదేశంలోని కెనడా హైకమిషనర్ [illegible], ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జి. కౌల్‌కు నేడు పై విషయాన్ని తెలియజేశారు.

కెనడా అందజేసే సహాయం గ్రాంట్ల రూపంలో వుంటుంది.

ప్రకాశం జిల్లాకు చిన్నరైతుల అభివృద్ధి ఏజన్సీ పథకం విస్తరణ

—గిద్దలూరులో ఆర్థికమంత్రి వెల్లడి

గిద్దలూరు డిసెంబరు 10: దాదాపు 50 వేలమంది చిన్న, సన్నకారు రైతులు లాభం పొందేందుకు వీలుగా ప్రకాశం జిల్లాకు చిన్నరైతుల అభివృద్ధి ఏజెన్సీ కార్యక్రమాన్ని ప్రభుత్వం విస్తరించిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఈ నెల 9వ తేదీన [illegible]డ జరిగిన పత్రికా సమావేశంలో చెప్పారు.

వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన అనేక పథకాలను చేపట్టడానికిగాను ఈ ప్రాజెక్టుకు రు. 150 లక్షలను కేంద్రం గ్రాంటుగా యిచ్చిందని ఆయన అన్నారు.

ఈలాంటి ప్రాజెక్టులను కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు కూడా విస్తరింపచేయడం జరుగుతున్నదని తెలిపారు.

ప్రకాశంజిల్లాలోని [illegible] వివరాలను ప్రస్తావిస్తూ, వ్యవసాయదారులకవసరమైన స్వల్ప కాల దీర్ఘకాల ఋణాల సౌకర్యాన్ని 476 ప్రాథమిక సహకార సంఘాల ద్వారా కల్పించడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఇటీవల బంజరు భూములకు పట్టాలు పొందిన వారికి దీర్ఘకాల ఋణ సౌకర్యాన్ని జాతీయ బ్యాంకులు ఉదారంగా కల్పించాలని ఆయన కోరారు.

జాతీయం చేయబడిన, వాణిజ్య బ్యాంకులను ప్రస్తావిస్తూ ఈ జిల్లాలోని ఎక్కువ ప్రాంతీయ బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలకే ఋణ సౌకర్యాల్ని కల్పించి, వెనుకబడిన ప్రాంతాలను విస్మరించాయని ఆందోళన వ్యక్తం చేశారు.

అధికోత్పత్తి రకాల కార్యక్రమం వ్యవసాయ కార్యక్రమంలో ప్రధాన భాగమైందని, అందుకుగాను తగినంత ఋణ సౌకర్యం, తగినన్ని ఎరువులు విత్తనాలు మందులు లాంటి మౌలిక వస్తువులు ఎంతైనా అవసరమని ఆయన చెప్పారు.

ప్రకాశం జిల్లాలో పొగాకు పండే ప్రాంతం విస్తారంగా వున్నది. ఒక ఎకరాకు సంబంధించి ఎరువులు తదితరాలకు రు. 750 ఖర్చవుతుందని ఈ పథకం క్రింద రైతులకు పావంతు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.

5 వేల ఎకరాలకు రు 12.50 లక్షల సబ్సిడీ సౌకర్యం కలుగుతుందని ఆయన చెప్పారు.

ఈ జిల్లాలో రు. 250 సబ్సిడీతో [illegible] పంటలను ఎండించేందుకు [illegible] 400 డిమాన్‌స్ట్రేషన్ ప్లాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

5 వేల హెక్టార్ల భూసార పరీక్షణకు గాను రు. 10 లక్షలు ఖర్చుచేయడం జరుగుతుందని తెలిపారు.

అదనపు నీటి పారుదల సౌకర్యాలను కల్పించడానికి తగిన ప్రాంతాల్లో 80 కమ్యూనిటీ సేద్యపు బావులను ఏర్పాటు చేయాలని, అస్తిత్వంలో వున్న 200 బావులను మరింత లోతు చేయాలని ప్రతిపాదించబడింది. ఆయన వెల్లడించారు.

1000 విద్యుత్ మోటారులను, 500 ఆయిల్ ఇంజన్లను చిన్న మధ్యతరగతి రైతులకు రు. 55.60 లక్షల ఖర్చుతో సరఫరా చేయడం జరుగుతుందని ఇందులో సబ్సిడీ భాగం రు. 15.95 లక్షలు వుంటుందని శ్రీ రెడ్డి తెలిపారు.

రు. 400 సబ్సిడీపై చిన్న రైతులకు, రు. 267 సబ్సిడీపై మధ్యతరగతి రైతులకు వ్యవసాయానికి పనికివచ్చే 1400 జతల ఎద్దులను అందచేయడానికి రు. 8 లక్షలు కేటాయించడం జరిగిందని చెప్పారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన జిల్లా అధికారులు యిప్పటికి 1½ సంవత్సరాలు గడిచినందున తీవ్రంగా కృషి చేయాల్సి వుంటుందని ఆయన నొక్కి చెప్పారు.

ఈ 5వ ప్రణాళికకు సంబంధించి రు. 150 లక్షల మొత్తంతో రూపొందించిన అన్ని పథకాలు వచ్చే [illegible] సంవత్సరాలలో పూర్తి చేయాల్సి వుంటుందని ఆయన నొక్కి చెప్పారు.

వాణిజ్య పంటలపై పన్నుల రద్దుకు రైతుసంఘం విజ్ఞప్తి

ఇటీవల కురిసిన భారీవర్షాలవల్ల పొగాకు లాంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నందున వాణిజ్య పంటలపై పన్నులను రద్దు చేయాలని భూమిశిస్తు రెమిషన్ యివ్వాలని గిద్దలూరు రైతుసంఘం ప్రతినిధివర్గం మంత్రి శ్రీ రంగారెడ్డికి ఈనెల 9వ తేదీన యిక్కడ విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్, వైశ్య బ్యాంకు అప్పుల విషయంలో రైతులపట్ల వ్యవహరించిన విధానాన్ని ఆర్థిక మంత్రికి వివరించారు.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు పి. డబ్ల్యు. డి. రిజిష్టర్ కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిచెందిన వరములనుండి సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకందారుచే కోరబడుచున్నవి

[illegible]	పని పేరు	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1.	బెల్లంపల్లిలో అడిషనల్ జనరల్ మేనేజరువారి కార్యాలయము ఎక్స్‌టెన్షన్.	3,73,000/-	7340/-	20/-	[illegible]
2	మందమర్రివద్ద 4 బ్లాకుల [illegible] మరియు [illegible] నిర్మాణం (ఒక్కొక్క బ్లాకుకు 6 యూనిట్లు)	4,72,100/-	9,441/-	20/-	డిటో
3	మందమర్రిలో 4 అసిస్టెంట్ మేనేజర్ల బంగళాలు, [illegible] క్లాసు క్వార్టర్లు పని పూర్తి చేయుట	2,72,000/-	5,440/-	20/-	డిటో

1. టెండరు ఫారములు 22-12-75 సాయంత్రం 4 గంటలవరకు అమ్మబడును
2. టెండర్లు 23-12-75 సాయంత్రం 5 గంటలవరకు స్వీకరింపబడును
3. టెండరు 27-12-75 మధ్యాహ్నం 12.00 గంటలకు తెరువబడును
4. టెండరు ఫారములు వాటితోపాటు వివరణము మరియు నమూనాలు కొరకు ఎదురుగా చూపిన మొత్తం అకౌంట్సు ఆఫీసర్ (1), ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ పోస్టు లేదా అడిషనల్ జనరల్ మేనేజరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బెల్లంపల్లి పోస్టు లేదా అడిషనల్ జనరల్ మేనేజరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రామగుండం డివిజను పోస్టు గోదావరిఖని వారికి ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం 9.00 గంటలనుండి సాయంత్రం 4.00 గంటలలోపల చెల్లించి పొందవచ్చును
5. ఎర్నెస్టుమనీ డిపాజిటును అకౌంట్సు ఆఫీసర్ (1) కొత్తగూడెం కాలరీస్ లేదా అడిషనల్ జనరల్ మేనేజరు బెల్లంపల్లి కాలరీస్ బెల్లంపల్లి లేదా అడిషనల్ జనరల్ మేనేజరు రామగుండం డివిజన్ పోస్టు గోదావరిఖని వారికి నగదు చెల్లింపుగాని లేదా సింగరేణి కాలరీస్ కంపెనీలిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారిపేర ఎన్‌కాష్ చేసే బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదు దాఖలుచేసిగాని పొందవచ్చును. ఎర్నెస్టుమనీ రసీదు లేక బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదు టెండరుకు జతపరచి పంపాలి. టెండరువున్న సీలుకవరుమీద దీని రిఫరెన్సు వ్రాయాలి. అట్లు చేయనియెడల టెండరు అంగీకరించబడదు. ఎర్నెస్టుమనీ క్రింద పెండింగ్ బిల్సు, డిపాజిటు సర్దుబాటు చేయుమనివచ్చిన అభ్యర్థనలు అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటీలు అంగీకరించబడవు

ఏదే కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేదా ఏ టెండరునైనా లేక అన్ని టెండరులు నిరాకరించుటకు క్రింది సంతకందారుకు అధికారముకలదు

కాంట్రాక్టర్లు టెండరు షెడ్యూళ్ళకు జతపరచిన రిజిస్ట్రేషన్ ఫారం పూర్తిచేసి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారితో వారి పేర్లను రిజిస్టరు చేయించుకోవాలి. ఆ ఫారమును టెండరుకు జతపరచి పంపాలి

కాంట్రాక్టర్లు 1970 కాంట్రాక్టు లేబరుచట్టం (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ మరియు 1971 కాంట్రాక్టులేబర్ సెంట్రల్ నిబంధనలు రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) క్రింద రిజిష్టరైనట్లు లైసెన్సు పొందాలి

కొత్తగూడెం కాలరీస్,
తేదీ 15-11-1975
5/Advt/75-76

జనరల్ మేనేజరు

ఆర్థిక కార్యక్రమం అమలుకు కాలపరిమితి గల కార్యక్రమం

యూత్ కాంగ్రెస్ నిర్ణయం

న్యూఢిల్లీ డిసెంబరు 9: యూత్ కాంగ్రెసు చేపట్టే వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుపరచేందుకు సమాజంలోని అన్ని వర్గాల యువతీ యువకులకు శిక్షణ యివ్వాలని యూత్ కాంగ్రెసు జాతీయసమితి నిర్ణయించింది.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అంబికాసోని నేడిక్కడ పత్రికాగోష్ఠిలో పై విషయాన్ని ప్రకటించారు.

అన్ని బ్లాకులలోనూ కార్యాలయాలను తెరవాలని, నూతన ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచేందుకు నిర్ణీత కాలపరిమితిగల కార్యక్రమాన్ని రూపొందించాలని నిర్ణయం తీసుకున్నట్లు కూడా ఆమె చెప్పారు.

ప్రజలలో వరకట్న దురాచారాన్ని, నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు యూత్ కాంగ్రెసు కృషి చేస్తుందని [illegible] మొదటి దశగా [illegible] యూత్ కాంగ్రెస్ సభ్యులు వరకట్నంను ఇవ్వబోమని, తీసుకోమన్న ప్రతినపై సంతకం చేయవలసి వుంటుందని ఆమె అన్నారు.

నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు కార్యాచరణ ప్రాధాన్యతగల కార్యక్రమాన్ని రూపొందించేందుకు అయిదుగురు సభ్యులతో ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

యూత్ కాంగ్రెసు జాతీయ సమితి [illegible] ప్రధానితో 30 నిమిషాలపాటు సమావేశం జరిపిందని యూత్ కాంగ్రెసు కార్యక్రమాల గురించి వీటి అమలుకు తదితరాలకు తీసుకోబడిన చర్యలను ప్రధానికి వివరించడం జరిగిందని చెప్పారు.

మార్కెట్ ధరలు

విజయవాడ డిసెంబరు 11: విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ నేడు అందజేసిన 10-12-75 నాటి హోల్‌సేల్ ధరలు (క్వింటాలుకు సంచి ఖర్చులు, పన్నులు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కుళ్ళు
విజయవాడ	108.00	88.00

బియ్యం

విజయవాడ	190.00	160.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	16[illegible].00	—
రాజమండ్రి	150.00	180.[illegible]0
గుంటూరు	16[illegible].00	191.00
	పెసలు	శనగలు
విజయవాడ	130.00	—
రాజమండ్రి	145.00	—
గుంటూరు	125.00	185.00

వేరుశెనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	56[illegible].00
నంద్యాల	—	—

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	152.50	144.50
తాడేపల్లిగూడెం	150.00	13[illegible].00

బొంబాయి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాములు		5[illegible]8
వెండి	(కే జి)	1107

పోర్చుగల్ పరిణామాలు

(2వ పేజీ తరువాయి)

కొత్తేదు కోసమూ, ప్రస్తుత అత్యంత ప్రమాదకర పరిస్థితిలో శక్తి విశ్వాసంతో, పట్టుదలతో వెయ్యాల్సిన పోరాట "జ్వాలను" పి. సి. పి ఈ విధంగా పేర్కొంది:

"సంప్రతింపుల ద్వారా రాజకీయ పరిష్కారం; [illegible] చర్యలకు, అరెస్టులకు హింసాకాండకు వామపక్ష [illegible] తొలగింపులు వెంటనే స్వస్తి చెప్పడం, విప్లవ ప్రతీఘాతకాలకు వ్యతిరేకంగా, ప్రత్యేకంగా పి ఎ ఎల్ (పోర్చుగీస్ ఆర్మీ ఆఫ్ లిబరేషన్)కి 'డెమొక్రటిక్ మూవ్‌మెంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పోర్చుగల్'కి వ్యతిరేకంగా (యివి రెండూ కూడా అభివృద్ధి నిరోధక [illegible] సంస్థలు. వీటికి సి. ఐ. ఎ తోడ్పాటుంది స్పినోలా [illegible] వీటి నాయకుడు) కఠినమైన చర్యలు తీసుకోవడం, లిస్బన్ సైనిక ప్రాంతంలో అత్యయిక పరిస్థితిని వెన్వెంటనే యెత్తేయ్యడం దేశం మొత్తంలో పౌరులందరి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను, హక్కులను పరిరక్షించడం".

ముందున్నవి తుఫాను రోజులు - ప్రావ్దా

ప్రజలను శాంతియుతంగా ఉండాల్సిందిగానూ అభివృద్ధి నిరోధక శక్తుల రెచ్చగొట్టే చర్యలను బట్టబయలు చెయ్యాల్సిందిగానూ, కక్ష సాధింపు చర్యలకు అవకాశం కలిగించకుండా చెయ్యాల్సిందిగానూ పి సి పి కేంద్ర కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

పోర్చుగల్ ఉద్యమంలో యివి సంక్షోభ దినాలని ప్రావ్దా నవంబరు 30న, అభివర్ణించింది ఒకటిన్నర సంవత్సరాల్లో ఆరు ప్రభుత్వాలు మారడాన్నిబట్టి యీ విషయం రుజువవుతోందని ప్రావ్దా పేర్కొంది.

గతవారం పోర్చుగల్ సంక్షోభం సంక్లిష్ట దశకు చేరుకుందని ప్రావ్దా పేర్కొంది సాయుధ బలగాల్లో ఘర్షణలు జరిగాయి.

దరిమిలా అత్యయిక పరిస్థితి ప్రకటించబడింది కర్ఫ్యూ విధించబడింది బ్యాంకులు తదితర సంస్థలూ మూతపడ్డాయి లిస్బన్ ప్రాంతంలో వార్తాపత్రికలు మూతపడ్డాయి.

ఇంతకాలం విప్లవ క్రమంలో పాల్గొన్న వివిధ శక్తుల మధ్యా వర్గాల మధ్యా రక్తప్లావితమైన ఘర్షణల్లో దేశం మునిగిపోయే ప్రమాదముందని ప్రావ్దా పేర్కొంది. దీన్నుంచి బయటపడేమార్గం 'ఆర్మ్‌డ్‌ఫోర్సెస్ మూవ్‌మెంటు'ను ప్రగతిశీల ప్రాతిపదికపై పునర్నిర్మించడం, కార్మికుల యావన్మంది పోర్చుగీసు ప్రజల ఆశలూ, ఆకాంక్షలనూ ప్రయోజనాలనూ ప్రతిబింబించే వామపక్ష ప్రభుత్వాన్ని స్థాపించడమేనని పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ స్పష్టంచేసినట్లు కూడా ప్రావ్దా పేర్కొంది.

తలబిరుసు తగ్గని సోర్స్

వామపక్ష ప్రభుత్వ స్థాపన విషయంలో కమ్యూనిస్టు పార్టీతో సంప్రదింపులు జరపడానికి సోషలిస్టునాయకుడు సోర్స్ ఇప్పటికీ తలబిరుసుగా తిరస్కరిస్తూనే వున్నట్లు పోర్చుగల్ నుండి యిటీవలవచ్చిన వార్తలు తెలుపుతున్నాయి సోషలిస్టు, పి డి పి మంత్రుల 'సమ్మె' [illegible] కార్మికవర్గ వ్యతిరేక వైఖరి, ఎడతెగకుండా అనుసరించిన మితవాద విధానాలు వీటి మూలంగానే పరిస్థితులు అధ్వాన్న మయ్యాయనీ తీవ్రంగా సాయుధ సంఘర్షణలు సంభవించాయనీ అందరికీ తెలిసినదే కాని సోర్స్ మాత్రం, అవకాశవాద వైఖరి వహించి, సాయుధ ఘర్షణలకు, సంక్షోభానికి బాధ్యత పి సి పి దేనని ఆరోపించారు.

ప్రభుత్వపు ఈ ధోరణిని విప్లవ సమితి కూడా ఖండించింది.

అభివృద్ధి నిరోధక విప్లవ ప్రతీఘాత పి డి పి తో తెగతెంపులు చేసుకోవడానికి కూడా సోషలిస్టులు నిరాకరించారు అత్యున్నత సైనిక సంస్థ అయిన రివల్యూషనరీ కౌన్సిల్ (విప్లవ సమితి) ఆదేశం మేరకు 'కార్మికవర్గపు ఆశలకూ, ఆకాంక్షలకూ మరింత అనుకూలమైన వామపక్ష ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయంలో సంప్రదింపుల జరపడానికి కూడా సోషలిస్టులు తిరస్కరిస్తున్నారు.

కార్మిక, ప్రభుత్వోద్యోగులకు వ్యతిరేకంగా సైన్యాన్ని వినియోగించాలని పి. డి. పి. డిమాండ్ చేసింది. ఆ డిమాండును ప్రెసిడెంట్ కోస్టాగోమ్స్ ఖాతరు చెయ్యలేదు ప్రజలు తమ విభేదాలను పరిష్కరించుకోకపోతే "మితవాద అభివృద్ధి నిరోధకులు పైకి రావడం, చిలీలో జరిగిన మాదిరి పాలన ఏర్పడే ప్రమాదముంది అనికూడా గోమ్స్ హెచ్చరించారు అటువంటి కోస్టాగోమ్సును తొలగించాలని ఆయన స్థానంలో పౌర అధ్యక్షుణ్ణి పెట్టాలని పి. డి. పి మరో డిమాండ్ పెట్టింది.

దీన్ని బట్టి మితవాదిని అధ్యక్ష భవనంలో ప్రవేశించాలని ఆ అభివృద్ధి నిరోధక పార్టీ కోరుకుంటోందన్న విషయం స్పష్టం పోతే సోర్స్ తన మిత్రుల యీ డిమాండ్‌ను బలపరచకపోయినా వ్యతిరేకించను కూడా వ్యతిరేకించలేదు కాని గోమ్స్ బదులేను ఆయన కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. "పాశ్చాత్య తరహా ప్రజాస్వామ్య" స్థాపన బ్రిటిష్ లేబరుపార్టీ, పశ్చిమ జర్మన్ సోషల్ డెమొక్రట్లు తమ తమ దేశాల్లో స్థాపించిన బాపతు "సోషలిజం" స్థాపనే సోర్స్ ఆశయంలా కనిపిస్తోంది.

పోర్చుగల్లో యీ దాడులకూ ప్రస్తుత ప్రమాదకర పరిస్థితులకూ సైన్యంలోపలా వెలుపలా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల అనైక్యతే కారణమన్న విషయం స్పష్టంగా బోధపడుతోంది. కొందరి అపరిపక్వ పెటీబూర్జువా, అత్యుత్సాహ వామపక్ష వాదం కూడా మితవాద అభివృద్ధి నిరోధకులకే తోడ్పడుతుంది.

పోర్చుగల్‌లో ఫాసిజాన్ని కూల్చిన తదుపరి విప్లవ క్రమంలో కలిసి పనిచేసిన వారి మధ్య గత వారం రక్తపాతం జరిగింది అందుకు బాధ్యతలను విప్లవ సమితి పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీ పైకి నెట్టేందుకు ప్రయత్నించడం విడ్డూరంగా వుంది. పి. సి. పి "అనిశ్చిత వైఖరి" తీసుకుందని విప్లవ సమితి ఆరోపిస్తోంది.

గత కొద్ది మాసాలుగా పి. సి. పి జారీ చేసిన ప్రకటనలనుగాని పి సి పి ప్రధాన కార్యదర్శి అల్వారో కున్హాల్ ప్రకటనలను గాని పరిశీలించినట్లయితే వాటిలో మనకి కనిపించనిది అనిశ్చితత్వ మొక్కటే; ఫాసిస్టు వ్యతిరేక ప్రజాతంత్ర విప్లవ పంథాను ఆ విప్లవ పటిష్టతను [illegible] పి. సి. పి సదా బలపరుస్తూ వచ్చింది.

అసలైన అనిశ్చితత్వం, విప్లవ సమితి వైఖరిలోనే వుంది యిటీవల పునర్నిర్మితమైన తర్వాత మరింతగా కనిపిస్తుంది. విప్లవ సమితి యిటీవలనే ప్రభుత్వ మంత్రుల "సమ్మె"ను దుయ్యబట్టింది కాని అదే సమయంలో విప్లవ సమితి సభ్యులు ప్రభుత్వ మంత్రులు కొనసాగుతున్నారు పి. డి. పి సోషలిస్టులతోబాటు వాళ్ళూ సమ్మెను ప్రకటించారు ఇది విడ్డూరం కాకమరేమిటి?

ఇప్పుడు సమ్మె ముగిసిందంటున్నారు వాళ్ళు మరైతే, ప్రభుత్వాన్ని మరింత వామపక్ష స్వభావం కలిగి, కార్మికుల ఆశలు, ఆకాంక్షలను సంతృప్తి పరచేదిగా పునర్నిర్మించాలన్న విప్లవ సమితి ఆదేశం ఏమైనట్లు?

అత్యయిక పరిస్థితిని వినియోగించుకొని యిప్పుడు ఆర్థికరంగంలో అమలు జరుపుతున్న విధానాలు అంతకంతకు మితవాద దిశగా, కార్మికుల ప్రయోజనాలకు అంతకంతకు విరుద్ధంగా తయారవుతున్నాయి సంఘటిత కార్మికవర్గం పేరైతాంగమూ యీ పరిస్థితులను ఊరకే చూస్తూ కొనసాగనివ్వరన్న విషయం స్పష్టం

రేడియో

శనివారం డిశంబరు 13
శక 1897 మార్గశిర 22

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం 6.10 భక్తిరంజని - [illegible] రామదాసు, త్యాగరాజు, నారాయణతీర్థుల కృతులు. 7.15 సంగీతశిక్షణ - ([illegible]): 7.30 చిత్రగీతాలు - శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం మహామంత్రి తిమ్మరుసు - కర్ణ: 7.45 సంగీత సుధ - కె. పి. అరుణాచలం - నాదస్వరం; 8.40 మీనాక్షి సామినాధన్ - గానం: 1.10 చిత్రగీతాలు - పెళ్ళికానుక - రక్తసంబంధం అన్నదమ్ములు. 2.10 లలితసంగీతము - ఘంటసాల కమలా చంద్రబాబు ఎ. ఎమ్ రాజా లక్ష్మి, రాజేశ్వరరావు 5.30 లలిత సంగీతం: 8.00 మీరు కోరిన పాటలు: 9.15 'ముష్టివాడు' - నాటిక; 9.30 వి. ఎస్ కృష్ణ అయ్యర్ - గానం; 10.40 అంబలప్పుళ గోపాలకృష్ణ పణిక్కర్ బృందం - నాదస్వరం; 12.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ. (840 కి. హె)

6.00 వందే మాతరం శుభోదయం ప్రసార విశేషాలు: 6.05 భక్తిరంజని - దేశభక్తి గేయం, శ్రీ వేంకటేశ్వర గీతం, అన్నమాచార్య కీర్తనలు: 7.15 సంగీతశిక్షణ (సీనియర్లకు): 7.45 రంగస్థలి: 8.20 [illegible]: 1.45 చిత్రతరంగిణి: 12.00 ఉస్తాద్ ఫయాజ్ ఖాన్ - గానం; 1.20 [illegible]; 2.10 ఆనందరాజ్యలక్ష్మి - వీణ: 5.30 లలిత సంగీతం: 6.30 యువవాణి - 'దేవుడు - దయ్యం' - నాటిక రెండవభాగం 8.05 లలిత సంగీతం - వి. పద్మనాభాచార్యులు: [illegible].15 వారస్ - ఉర్దూ కార్యక్రమం: 9.15 నాటిక. 9.3[illegible] వి. ఎస్ కృష్ణ అయ్యర్ - గానం: 10.45 అంబలప్పుళ గోపాలకృష్ణ పణిక్కర్ బృందం - నాదస్వరం: 2.00 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322.6 మీ (930 కి. హె.)

ప్రసారము

6.00 వందేమాతరం శుభోదయం, మంగళధ్వని 6.10 భక్తిరంజని - శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం తమిళ భక్తి గేయం, పుష్పాంజలి భక్తిగేయాలు రంగులరాట్నం, అగ్గిదొర, సతీసక్కుబాయి

ప్రసారము II

1.20 షడ్రుచులు - పిడుగురాముడు [illegible] వాతావరణ సూచన. 1.30 తిరుపతి రామానుజ సూరి గానం: 2.10 మధుమంజరి - శ్రీదేవి భక్తిమంతుడు, పూలరంగడు, బాలరాజు కథ, దేశద్రోహులు, దేవత;

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

8.00 దీపాంజలి - [illegible] సంగీత [illegible] బంగారుపంజరం, ఎలెక్షను కానుక, దొంగరాముడు, ధర్మదాత 9.30 రేడియో సంగీత సమ్మేళనం: 12.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

WORKS OF LENIN

Experience of the CPSU : Its world significance	3-00
Party work in the masses	1-20
Materialism and Empirio-criticism	1-70
What is to be done ?	0-60
One step forward, two steps back	0-60
The tasks of the youth leagues	0-25
The right of nations to self-determination	0-4
The state	0-10
Differences in the European Labour Movement	0-15
On peaceful coexistence	0-70
Left-wing communism, an infantile disorder	0-40
On Religion	0-50
On the Emancipation of women	0-40

(POSTAGE EXTRA)

VISALAANDHRA PUBLISHING HOUSE
Eluru Road — Vijayawada-2
VISALAANDHRA BOOK HOUSE
Hyderabad — Ananthapur

ఉబ్బసమునకు ఔషధము

రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ [illegible] శ్రీ [illegible] గారి మనుమడు శ్రీ కేశవ మోహన్‌లాల్‌చే ఉబ్బసము నిర్మూలించే ఔషధము ఉచితముగా పంపిణీ చేయబడుతుంది. ఈ ఔషధము శ్రీ [illegible]కు ఒక సన్యాసిచే యివ్వబడెను ఆయనచే 40 సంవత్సరములుగా ఉచితముగా పంచిపెట్టబడుతున్నది ఆయన ఈ సేవను ప్రభుత్వం గుర్తించి పెన్షన్ ఏర్పాటు చేసింది. కాని యీ సాంఘిక సేవ మనుమనికి అప్పగించి ఆయన సన్యాసిగా మారెను ఇప్పుడు ఆయన మనుమడు ఈ సేవను కొనసాగిస్తూ ఈ సేవకు [illegible] సహకారము అందించవలసిందిగా [illegible] కోరుతున్నారు అనేక మంది ఉబ్బసవ్యాధిగ్రస్తులు క్రానిక్ వ్యాధిగ్రస్తులు యీ మందును కేవలం మూడు డోసులు తీసుకొని బాగుపడ్డారు వ్యాధిగ్రస్తులు ఈ క్రింది వారికి ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి

శ్రీ కేశవ మోహన్‌లాల్,
పి. బి. నెం 11463
కలకత్తా - 6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ (ఇరిగేషన్ బ్రాంచి)

చిట్ టెండరు నోటీసు No. 28/1975-76

ఈ క్రింద తెలియజేయబడిన పనులకు పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన వరముల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

[illegible]	పని పేరు	[illegible] (లక్షలలో)	[illegible]	ఎర్నెస్టుమనీ డిపాజిట్ చలాను రూపంలో లేదా 1½% పొందించి	ఎర్నెస్టుమనీ డిపాజిట్ అగ్రిమెంటు సమయంలో బ్యాంకు గ్యారంటీ రూపంలో	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1)	2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)
1	ఖమ్మం జిల్లా, సత్తుపల్లి తాలూకా గుమ్మడవల్లి (గ్రామం) పెద్దవాగు ప్రాజెక్టు సిహెచ్ 0 నుండి సిహెచ్. 9.00 వరకు రీచ్ నెంబరు 1లో ఎర్త్ డాం ఏర్పాటు చేయుట	రూ 2.16 లక్షలు	[illegible]	రూ. 3,240	రూ 2,160	రూ. 52.20	ఒక సంవత్సరం	20-12-75	22-12-75 & 23-12-75	27-12-75	ఇ. ఇ. ఐ. బి. డివిజన్ ఖమ్మం	III [illegible]
2	ఖమ్మంజిల్లా, సత్తుపల్లి తాలూకా గుమ్మడవల్లి (గ్రా) పెద్దవాగు ప్రాజెక్టు సిహెచ్ 9.00 నుండి సిహెచ్ 14.00 వరకు రీచ్ నెంబరు 2లో ఎర్త్ డాం ఏర్పాటు చేయుట	3.76 లక్షలు	[illegible]	5,640	3,760	52.20	1 సంవత్సరం	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3.	ఖమ్మంజిల్లా, సత్తుపల్లి తాలూకా గుమ్మడవల్లి (గ్రా) పెద్దవాగు ప్రాజెక్టు సిహెచ్. 82 నుండి సిహెచ్ 102 వరకు రీచ్ నెంబరు 6లో రివిట్ మెంటు టోయ్ డ్రైన్ నిర్మాణం కట్ ఆఫ్ ట్రెంచ్ త్రవ్వకం రివిట్ మెంటు క్రింద మెటల్, శాండ్ ప్యాకింగ్	4.09 లక్షలు	[illegible]	6,150	4,100	52.20	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4.	ఖమ్మంజిల్లా, సత్తుపల్లి తాలూకా గుమ్మడవల్లి (గ్రా) పెద్దవాగు ప్రాజెక్టు సిహెచ్. 102 నుండి సిహెచ్. 123.40 వరకు రీచ్ నెం. 6లో రివిట్ మెంటు, టోయ్ డ్రైన్ నిర్మాణము; కట్ ఆఫ్ ట్రెంచ్ త్రవ్వకం, రివిట్ మెంటు క్రింద మెటలు శాండ్ ప్యాకింగ్	2.21 లక్షలు	[illegible]	3,320	2,210	52.20	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5.	ఖమ్మంజిల్లా, సత్తుపల్లి తాలూకా గుమ్మడవల్లి (గ్రా) పెద్దవాగు ప్రాజెక్టు సిహెచ్. 65.00 వద్ద ఆర్. ఎస్. మీద వెల్ టైపు స్లూయిస్ నిర్మాణము	1.08 లక్షలు	[illegible]	1,620	1,080	52.20	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

1. టెండర్లు కాలం నెంబరు 11లో తెలియజేయబడిన తేదీన సాయంత్రం 3.00 గంట (ఐ ఎస్ టి)లకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం [illegible] గంటలకు తెరువబడును

2. పైన కాలం నెంబరు 11లో తెలియజేయబడిన టెండర్లు స్వీకరించు ఆఖరు తేదీ ఒక వేళ ప్రభుత్వ సెలవు రోజు అయినట్లయితే టెండర్లు ఆ మరునాడు పని రోజున స్వీకరింపబడును.

3. టెండరు డాక్యుమెంట్ల కొరకు పైన కాలం నెంబరు 7లో తెలియజేయబడిన ఖరీదు చెల్లించి కాలం నెంబరు 10లో తెలియజేయబడిన తేదీలలో ఆఫీసు పని రోజులలో ఆఫీసు పని వేళలలో టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును ఈ మొత్తం ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు టెండరు డాక్యుమెంట్ల కొరకు చలానుపై పూర్తి చేయవలసిన అకౌంటు హెడ్ యీ క్రింద నీయబడినది

మేజర్ హెడ్ 882 కాష్ రెమిటెన్సెస్ అడ్జస్టుమెంటు బిట్వీన్ ఆఫీసెస్ రెండరింగ్ అక్కౌంట్సు టు సేమ్ ఎ. జి. ఎ. పి. (అండ్ [illegible])

మైనర్ హెడ్ b) పి. డబ్ల్యు. డి. రెమిటెన్సెస్ ఇన్ ఫేవర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (నోటీసులోని కాలం నెంబరు 12లో తెలిపిన విధంగా) టు పర్చేజ్ ఆఫ్ టెండరు డాక్యుమెంట్సు ఫర్ ది వర్క్ ఆఫ్ (కాం. నెంబరు 2లో తెలిపిన విధంగా)

(III. అదర్ రెమిటెన్సెస్ (b) అయిటమ్సు అడ్జస్టబుల్ బై పి డబ్ల్యు డి ఆఫీసర్సు.)

4. అభిలాషగల టెండరుదార్లు వారి రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు కాపీ వారి అభ్యర్థనకు జతపరచి పంపాలి.

[సం.] యం. శివరామయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీర్
పి. డబ్ల్యు. డి. ఇరిగేషన్ సర్కిల్ వరంగల్-1.

DIPR 1516/75



50 వ రోజు

కె వెంకటరామరెడ్డి సమర్పించు

రవిరాజ్ కంబైన్స్

సంతానం-సౌభాగ్యం సంతానం-సౌభాగ్యం

అఖిలాంధ్ర ప్రేక్షకుల
ఆదరాభిమానాలతో
అఖండ విజయం
సాధించిన చిత్రం!

నిర్మాత కేశవజయరామ్
దర్శకత్వం డి ఎస్ ప్రకాశరావు

రఘురామ ఫిలింస్ [తారకరామ]
నవభారత్
శ్రీతారకరామ
THARAKARAMA

సంతానం-సౌభాగ్యం సంతానం-సౌభాగ్యం సంతానం-సౌ

నం-సౌభాగ్యం సంతానం-సౌభాగ్యం సంతానం-సౌభాగ్యం



డిసెంబరు 20 ఉదయం ఆటతో విడుదల

గుమ్మళ్ల లక్ష్మణరావు సమర్పించు
జయ ఖరాజ్ కంబైన్స్

దొంగల్లో మొనగాడు

పద్మశ్రీ
శివాజీగణేశన్
మంజుల
రోజారమణి &
శివాజీ గణేశన్
నటించిన
యాక్షన్ చిత్రం!

దర్శకత్వం సి.వి.రాజేంద్రన్ ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత గుండు సత్యనారాయణ మూర్తి
రచన రాజశ్రీ సంగీతం సత్యం

నిర్మలా రిలీజ్

DEVI

రిలీజ్ రైట్స్ :- కృష్ణా రత్నశ్రీ సినీ ఎంటర్ ప్రైజెస్, నెల్లూరు నెల్లూరు ఫిలిండిస్ట్రిబ్యూటర్స్, తూర్పు పశ్చిమగోదావరి శ్రీనివాసఫిలిండిస్ట్రిబ్యూటర్స్, నైజాం సోనామూవీస్ సీడెడ్ శ్రీ తిరుమల ఎంటర్‌ప్రైజెస్ రిలీజ్ త్రూ శ్రీ బాలాజీ పిక్చర్స్.



నేడే విడుదల!
ఉదయం ఆటలో ప్రారంభం

వైజయంతి మూవీస్

ఎదురులేని మనిషి

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత సి. అశ్వనీదత్ B.Sc. దర్శకత్వం బాపయ్య

పాటలు ఆచార్య ఆత్రేయ సంగీతం కె వి మహదేవన్ ఫోటోగ్రఫీ ఎస్ వెంకటరత్నం
మాటలు భమిడిపాటి రాధాకృష్ణ కళ ఎస్ కృష్ణారావు కూర్పు ఏ సంజీవ్

సీడెడ్:
విజయలక్ష్మీమూవీస్

లక్ష్మి ఫిలింస్

LAKSHMI PUBS

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి వెంకటేశ్వరరావు, ఎడిటర్ సి రాఘవాచారి; ముద్రణ స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్ విజయవాడ-520004 R. No. 1138/57